జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి శనివారం 22 ఫిబ్రవరి 2025 సంపుటి : 15 సంచిక : 174 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## 'మద్దతు ధర ఆలోచన అప్పుడే ఎందుకు చేయలేదు?'

- మిర్చి యార్డుకు వెళ్లడం ఇల్లీగల్ యాక్టివిటీ అయితే... మ్యూజికల్ నైట్ కు వెళ్లడం ఏ యాక్టివిటీ?: బొత్స
- కూటమి ప్రభుత్వానికి రైతులంటే గౌరవం లేదన్న బొత్స
- జగన్ పర్యటన తర్వాతే మిర్చి రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలిశాయని వ్యాఖ్య
- షర్మిల వ్యక్తిగత అజెండాతో మాట్లాడుతున్నారని విమర్శ

ప్రజాజ్యోతి విశాఖ

కూటమి ప్రభుత్వానికి రైతులన్నా, వ్యవసాయమన్నా గౌరవం లేదని వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. తమ అధినేత జగన్ నేరుగా మిర్చి యార్డుకు వెళ్లి మిర్చి రైతులు పడుతున్న ఇబ్బందిని అడిగి తెలుసుకున్నారని తెలిపారు. జగన్ పర్యటన తర్వాతే మిర్చి రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలిశాయని చెప్పారు. జగన్ వెళితే కానీ మిర్చి రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలియలేదా? అని ప్రశ్నించారు. మిర్చి రైతులకు మద్దతు ధర - మిగతా3లో

# ఇక ఫుల్ టైమ్ పాలిటిక్సేనా

- సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరన్న వార్తలు ఆయన ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి
- ఇప్పటి వరకూ ఒప్పందం చేసుకున్న సినిమాలను ఎలాగోలా పూర్తి చేసి పూర్తి స్థాయి రాజకీయాలు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది
- కసితో రాజకీయాలకు వచ్చిన పవన్ కల్యాణ్ దానినే ప్రధానంగా ఎంచుకోవవాలని నిర్ణయించుకున్నారు
- రెండు పడవల మీద కాలు మోపేకంటే ఒకదానిలో ఉండి లక్ష్యాన్ని చేరడం కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు.



ప్రజాజ్యోతి విజయవాడ

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి రాజకీయాలకే పరిమితమయ్యేటట్లే కనిపిస్తుంది. ఆయన ఇకపై సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరన్న వార్తలు ఆయన ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటి వరకూ ఒప్పందం చేసుకున్న సినిమాలను ఎలాగోలా పూర్తి చేసి పూర్తి స్థాయి రాజకీయాలు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆరోగ్యం కూడా ఇబ్బంది పెడుతుంది. సరైన సమయంలో తిండి లేకపోవడం, నిద్రలేమి వంటి వాటితో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. కానీ కసితో రాజకీయాలకు వచ్చిన పవన్ కల్యాణ్ దానినే ప్రధానంగా ఎంచుకోవవాలని నిర్ణయించుకున్నారు. రెండు పడవల మీద కాలు మోపేకంటే ఒకదానిలో ఉండి లక్ష్యాన్ని చేరడం కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల - మిగతా3లో



## జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం

- భారత్ తీవ్ర అభ్యంతరం
- ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం
- ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన
- జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం
- భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోంది





## భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?

- అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం.. కొత్త మలుపు
- ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌ల పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే.
- ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం





## టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

- టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారంభించబోతోంది
- ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది
- 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది
- త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు.
- టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి
- ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది

## యూఎస్ఎఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది

- "యూఎస్ఏ‌ఐ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది
- ఇది తీవ్రంగా కలవరచే అంశం
- ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది
- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్



# కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం

- ఏపీ, తమిళనాడు మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఎంవోయూ
- పెరిగిన మార్కెట్ తో ఏపీ చేనేత కార్మికులకు ప్రయోజనం



ప్రజాజ్యోతి విజయవాడ

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించే లక్ష్యంలో భాగంగా మరో కీలక ముందుడగు పడింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ ఏజెన్సీలు తమ షోరూమ్ ల్లో రెండు రాష్ట్రాల చేనేత వస్త్రాలు విక్రయించుకునేలా ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్ లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధితో పాటు చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ సదుపాయం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ నగరాల్లో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ వస్తోంది. చేనేత కార్మికులకు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా డిజైన్లు, దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తూ, తయారైన చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఒప్పందాలు కుదుర్చుకోవాలని - మిగతా3లో

# నెట్‌వర్క్‌ను పెంచలేదు

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో ఏపీ ఫైబర్ నెట్ అధికారుల భేటీ
- దినేష్ కుమార్ ఐఏఎస్ ఒక్క రోజు కూడా నెట్‌వర్క్‌ను పెంచే ప్రయత్నం చేయలేదు
- వ్యూహం సినిమా విషయంలో నోటీసు ఇస్తే నేటికీ సమాధానం లేదు
- రెండు రోజుల్లో తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలతో వివరణ ఇస్తామని జీవీ రెడ్డి స్పష్టం



ప్రజాజ్యోతి అమరావతి

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో ఏపీ ఫైబర్ నెట్ అధికారులు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ భేటీ కాసేపటి క్రితమే ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని మంత్రి కార్యాలయ అధికారులు లేఖ రాశారు. రెండు రోజుల్లో తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలతో వివరణ ఇస్తామని జీవీ రెడ్డి స్పష్టం చేశారు. ఎండీ దినేష్ కుమార్‌ను సైతం వివరణ ఇవ్వాలని మంత్రి జనార్దన్ రెడ్డి కోరారు. రేపు సాయంత్రానికి వివరణ ఇవ్వాలని దినేష్ కుమార్‌ను ఆదేశించారు. ఇరువైపులా వివరణలు వచ్చాక వాటి ఆధారంగా ఈ వ్యవహారంలో ముందుకు వెళ్లాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కాగా.. ఏపీ ఫైబర్ నెట్ ఎండీ దినేష్ కుమార్ - మిగతా3లో

# టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

**ముంబై :** టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అకుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు,




తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమోబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనే ప్లాంట్ పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

# పార్టీ ఇమేజ్ కే కాషాయం ప్రాధాన్యం

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును బీజేపీ ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాజధానిలో బీజేపీ లేజిస్లేటివ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పేరును బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. రేఖ గుప్తాను ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే రేఖాగుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ వెంటనే సీఎం సీటును జాక్ పాట్ గా కొట్టేశారు. ఆమె షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజక వర్గ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో బీజేపీ 27ఏళ్ల కలను సాకారం చేసుకుంది.వాస్తవానికి బీజేపీలో సీఎంల ఎంపిక సాఫీగా కొనసాగుతుంది. ఎంత మంది సీనియర్లు సీఎం సీటు కోసం పోటీ పడినప్పటికీ వారందరినీ కూల్ చేసి.. ఆ పార్టీ పెద్దలైన మోదీ, అమిత్ షా ఎవరికి సీఎం పదవి అప్పగించాలని అనుకుంటారో వారికే అప్పగిస్తారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రాజధాని ఢిల్లీకి ఫస్ట్ టైం ఎమ్మెల్యేను సీఎంగా బీజేపీ ప్రకటించడంతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనించాయి. చాలా మంది సీనియర్ నేతలను కాదని ఈమెకు బీజేపీ అధిష్టానం ఇంత ప్రియారిటీ ఇచ్చిందో అని ఆలోచనలో పడ్డారు. ఎమ్మెల్యేగా కూడా రాజకీయ అనుభవం లేని మహిళను సీఎం స్థానంలో కూర్చోబెట్టడంలో బీజేపీ హైకమాండ్ ప్లాన్ ఏంటని అనుకుంటున్నారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి.ఢిల్లీలో 48 స్థానాల్లో బీజేపీ గెలిచినప్పటి నుంచి ఢిల్లీ సీఎం వీళ్లు అవుతారంటూ చాలా మంది పేర్లు వినిపించాయి. కానీ బీజేపీ మొదటి నుంచే మహిళను సీఎం చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బన్సూరీ స్వరాజ్, స్మృతీ ఇరానీ పేర్లు తెరమీదకు వచ్చాయి. కానీ అనూహ్యంగా రేఖా గుప్తా పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. సీఎం పదవి కోసం చాలా మంది వారసులు పోటీ పడ్డారు. కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మతో పాటు



సుష్మస్వరాజ్ కూతురు కూడా లైన్లో ఉన్నారు. కానీ వారందరినీ కాదని రేఖా గుప్తాను అవకాశం ఇచ్చారు.అంతకు ముందు మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో కూడా ఊహించని పేర్లను ప్రకటించారు మోదీ, షా. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ను కాదని మోహన్ యాదవ్ ను సెలక్ట్ చేశారు. చౌహాన్ కు మధ్యప్రదేశ్ లో భారీ క్రేజ్ ఉంది. అయినా సరే ఆయనను కేంద్రానికే పరిమితం చేశారు. కొత్త నాయకత్వానికి అవకాశం అందించారు. రాజస్థాన్ లో వసుంధర రాజే వంటి వారు గట్టిగా ఒత్తిడి తెచ్చినప్పటికీ భజన్ లాల్ శర్మకు ఛాన్స్ ఇచ్చారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ కు అవకాశం ఇవ్వడానికి ఆయన సీఎంగా చేసి.. డిప్యూటీ సీఎంగా ఉండటానికి ఏ మాత్రం సంకోచించకపోవడమే కారణం. హర్యానాలో కూడా నాయబ్ సింగ్ సైనీకి అవకాశం కల్పించారు.మోదీ, అమిత్ షాల వెనుక ఈ సెలక్షన్ పద్ధతి పార్టీ బలోపేతం కావాలి కానీ నాయకులకు వ్యక్తిగత ఇమేజ్ పెరగకూడదన్న కారణం ఉందని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుత ముఖ్యమంత్రులంతా కూడా ఓ రకంగా పాపులారిటీ లేని వారే. ఒక్క ఆదిత్యనాథ్ మాత్రమే ప్రస్తుతం కాస్త ఇమేజ్ ఉన్న ముఖ్యమంత్రి. పార్టీ కన్నా ఎక్కువగా ఏ నేత బీజేపీలో పాపులర్ కాకూడదన్నది బీజేపీ అగ్రనేతల వ్యూహం అని అంటున్నారు.

# లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే

**న్యూఢిల్లీ :** చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పానిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలామంది డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడం తో అవన్నీ కూడా ఇన్ ఆక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉందట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు అందుకు అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట.యాక్టివ్ మోడ్ లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు. ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుట పథకాలకు పన్నులను మళ్లిస్తున్న




నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలను పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్న విషయం బయటకి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం..




**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌కు సంబంధించి పాకిస్థాన్ పర్యటనలో తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితమని, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీప్ జైశ్వాల్ అన్నారు. వారంవారం జరిపే మీడియా సమావేశంలో జైశ్వాల్ శుక్రవారంనాడు మాట్లాడుతూ, ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన తెలియజేసిందని చెప్పారు. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారానికి సంబంధించి ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోందని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద విధానమే జమ్మూకశ్మీర్‌కు అసలైన ముప్పని అన్నారు.

**ఎర్డోగాన్ ఏమన్నారు?**

పాక్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా ఎర్డెగోన్ కశ్మీర్ అంశంపై మాట్లాడారు. కశ్మీర్ సమస్యను ఇండియా, పాకిస్థాన్ చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా ఉభయదేశాలు చర్చించుకోవాలన్నారు. కశ్మీర్ సోదరులకు తాము సంఘీభావం తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు.

**జమ్మూకశ్మీర్‌పై భారత్ వైఖరి ఏమిటి?**

కేంద్ర పాలత ప్రాంతాలైన జమ్ము, కశ్మీర్, లద్దాఖ్‌లు భారతదేశంలో అంతర్భాగమని భారత్ పదేపదే స్పష్టం చేస్తోది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను 2019 ఆగస్టు 5న రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. తిరిగి రాష్ట్ర హెూదా కల్పించే దిశగా ఇటీవల జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు సైతం నిర్వహించింది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?




**న్యూఢిల్లీ:** అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం వ్యవహారం.. కొత్త మలుపు తిరిగింది. ఆ సాయం భారత సార్వత్రిక ఎన్నికలను ప్రభావితం చేసేందుకేనన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ లోపు ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం వెలువడంది. దాని ఆధారంగా బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పర ఆరోపణలతో మండిపడుతున్నాయి. భారత్‌లో ఓటింగ్ శాతం పెంపు కోసం ఇచ్చిన ఆ నిధులను బంగ్లాదేశ్‌లో ఓ ప్రాజెక్టు వినియోగించారన్నది ఆ కథనం సారాంశం?. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ దీనిని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి.. బీజేపీ, ఆ పార్టీ అనుకూల మీడియాపై విరుచుకుపడ్డారు. దానిని షేర్ చేస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్ బీజేపీపై నిప్పులు చెరుగుతోంది. అయితే.. ఆ కథనాన్ని ఫేక్ అంటూ బీజేపీ ఖండించింది. భారత్ లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ 21 మిలియన్ డాలర్ల(రూ.182 కోట్ల నిధులు) కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఓటింగ్‌ను పెంచడంద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు బైడెన్ ప్రయత్నించారని ట్రంప్ విమర్శించారు. అందుకే డోజ్ దానిని రద్దు చేసిందని సమర్థించుకున్నారు. ఈ ట్రంప్ వ్యాఖ్యలపై భారత్‌లో దుమారం రేగింది. విదేశీ సంస్థల చేతుల్లో రాహుల్ గాంధీ కీలుబొమ్మలా మారారని బీజేపీ ధ్వజమెత్తగా.. ట్రంప్‌వి అర్థం లేని ఆరోపణలని కాంగ్రెస్ తిప్పికొట్టింది. ట్రంప్ వ్యాఖ్యలతో 2024 ఎన్నికల్లో విదేశీ శక్తులు పని చేస్తున్నాయని అప్పట్లో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు నిజమని తేలిందని బీజేపీ పేర్కొంది. విదేశీ శక్తులతో కలిసి రాహుల్ గాంధీ.. భారత్ వ్యూహాత్మక, భౌగోళిక ప్రయోజనాలను దెబ్బతీయాలని చూశారని బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ విమర్శించారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలు అర్థం లేని ఆరోపణలేనని కాంగ్రెస్ కొట్టిపారేసిం ది. యూఎస్ ఎయిడ్ ద్వారా దశాబ్దాలుగా భారత్‌లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు అందిన సాయంపై శ్వేత పత్రాన్ని కేంద్రం విడుదల చేయాలని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ డిమాండు చేశారు. ఇతర దేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఫిబ్రవరి 16న జాబితా ప్రకటించింది. అందులో భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన నిధులను రద్దు చేసినట్లు ప్రకటించింది. డోజ్ నిర్ణయం.. భారత్‌లో రాజకీయ వివాదానికి దారి తీసింది.

## యూఎస్ఏఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది

**న్యూఢిల్లీ:** భారతదేశంలోని ఎన్నికల ప్రక్రియలో జ్యోకం చేసుకునేందుకు గత బైడెన్ ప్రభుత్వం 21 మిలియన్ డాలర్లు కేటాయించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమానాలు వ్యక్తం చేయడం, అక్కడ ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నం చేసినట్టు ఉందని వ్యాఖ్యానించడంపై భారత విదేశాంగ శాఖ శుక్రవారంనాడు స్పందించింది. అమెరికా కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ సమాచారం తీవ్రంగా కలవరపెడుతోందని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ అన్నారు. "యూఎస్ఏ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఇది తీవ్రంగా కలవరచే అంశం. ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది. దీనిపై సంబంధిత శాఖలు, ఏజెన్సీలు పరిశీలిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు దీనిపై వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు పరిశీలించిన తర్వాత దీనిపై అప్డేడ్‌తో మీ ముందుకు వస్తాం" అని మీడియాతో మాట్లాడుతూ రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ గురువారంనాడు వాషింగ్టన్ డీసీలో జరిగిన రిపబ్లికన్ గవర్నర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతూ, భారత్‌లో ఎన్నికల కోసం మనం 21 మిలియన్ డాలర్లు ఎందుకు కేటాయించాలి? మనకే చాలా సమస్యలు ఉన్నాయి. మనం మన ఎన్నికల గురించి చూసుకోవాలి. భారత్‌లో ఎన్నికల కోసం 21 మిలియన్ డాలర్లు కేటాయించిన విషయం మీకు తెలుసా? అక్కడే ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నించినట్టు కనిపిస్తోంది. ఇది కిక్‌బ్యాక్ స్కీమ్‌లా కనిపిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనికి ముందు ఫిబ్రవరి 16న అమెరికా డోజ్ శాఖ యూఎస్ఏఐడీ నిధుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. పొదుపు చర్యల్లో భాగంగా భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఉద్దేశించి 21 మిలియన్ డాలర్ల నిధులను రద్దు చేస్తున్నట్ట ప్రకటించింది. కాగా, యూఎస్ఏఐడీ నిధులు భారత్‌లో ఎవరికి చేరాయో చెప్పాలనే డిమాండ్లు భారత్‌లో మొదలయ్యాయి. బీజేపీ, కాంగ్రెస్ మధ్య వివాదానికి కూడా దారితీసింది. కాంగ్రెస్ హయాంలో యూపీఏ ప్రభుత్వానికి, ఎన్జీఓలకు మిలియన్ డాలర్ల నిధులు అందాయని బీజేపీ విమర్శలు గుప్పించింది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక నిధుల రాకడ తగ్గిందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అయితే ఈ వాదనను కాంగ్రెస్ కొట్టివేసింది. ట్రంప్ చేసిన ఆరోపణల్లో అర్థం లేదని, యూఎస్ఏఐడీ నిధులు ఎవరెవరికి అందాయనే వివరాలతో ఆయన శ్వేతపత్రం విడుల చేయాలని డిమాండ్ చేసింది.

# కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తో ఆప్కో ఒప్పందం చేసుకుంది. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత,జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఇరు రాష్ట్రాలకు చేనేత సంస్థలు రూ.9.20 కోట్ల మేర ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందంతో తమిళనాడు కు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ.20 లక్షలు, ట్రిచీ, మదురై, తిరుచెన్ గోడ్ సర్కిల్, అరబిందో టైక్స్ టైల్స్ మధ్య రూ.1.25కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీ సుదర్శన్ సిల్క్ మధ్య రూ.కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహా మూర్తి సంస్థ మధ్య రూ.50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి. వాటితో మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరియి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతు న్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలు డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్, డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్ లో రాష్ట్రానికి చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది. దీనివల్ల ఉత్పత్తవుతున్న సరకును ఎప్పటికప్పుడు అమ్మకం కావడం వల్ల నేతన్నలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి కలుగుతుంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంగా కూడా నెరవేరబోతోంది.



**తమిళనాడు బయ్యర్-సెల్లార్ మీట్ ను ప్రారంభించిన మంత్రి సవిత**

విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన బయ్యర్, సెల్లార్ మీట్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం కో ఆప్టెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీతో కలిసి పరిశీలించారు. చీరలు, ఇతర చేనేత వస్త్రాలను నాణ్యతను, ధరలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ కార్యదర్శి వి.అమృతవల్లి, డైరెక్టర్ మేఘూశ్వీరి రవికుమార్, ఏపీ చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, చేనేత సొసైటీలు, పలు వాణిజ్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# నెట్‌వర్క్‌ను పెంచలేదు..

-మొదటిపేజీ తరువాయి

ఐఏఎస్‌పై ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో అన్ని శాఖల్లో పురోగతి ఉందని.. ఫైబర్ నెట్‌లో ఎలాంటి పురోగతి లేదని మండిపడ్డారు. గతంతో పోలిస్తే ఈ సంస్థ ద్వారా ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఆదాయం కూడా ఎందుకు రాలేదని నిలదీశారు. ఈ తొమ్మిది నెలల్లో ఒక్క కనెక్షన్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 78 వేల కిలోమీటర్ల ఆప్టిక్ ఫైబర్ ఉందని... ప్రతిరోజూ ఏదో ఒక సమస్య వస్తూనే ఉందని చెప్పారు. ఫైబర్ నెట్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని జీవీరెడ్డి ధ్వజమెత్తారు.

**నెట్‌వర్క్‌ను పెంచలేదు..**

దినేష్ కుమార్ ఐఏఎస్ ఒక్క రోజు కూడా నెట్‌వర్క్‌ను పెంచే ప్రయత్నం చేయలేదని.. అలాంటప్పుడు కనెక్టన్‌లు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. గత మేనేజ్‌మెంట్‌తో కలిసి ఏమైనా కుట్ర ఉంది అని అనుకోవాలా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. సమస్యలు ఎక్కడైనా వస్తాయని.. అయితే ఒక్క రూపాయి కూడా రాలేదన్నారు. ఏంటిది ఐఏఎస్ దినేశ్ కుమార్ అంటూ మండిపడ్డారు. విధుల్లో అలసత్వం వహించవద్దని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారని.. కానీ ఇక్కడ మాత్రం అసలు మొదలే పెట్టలేదని వ్యాఖ్యలు చేశారు.

**వారిని తొలగించాల్సిందే...**

ఎండీగా దినేష్ కుమార్ ఉన్నప్పటికీ ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ బిజినెస్‌ను ఒక్క అడుగుకూడా ముందుకు వెళ్లకుండా ముగ్గురు వ్యక్తులు చేస్తున్నారని ఆరోపించారు. చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ సత్యరామ్ భరద్వాజ్ , బిజినెస్ అడ్వైజర్ సురేష్ , ప్రొక్యూర్మెంట్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్ ఖాన్.. వీరి ముగ్గురిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ముగ్గురు ఏం చేసినా తదుపరి చర్యలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గతంలో డిసెంబర్ 24న ప్రెస్‌మీట్ పెట్టిన సమయంలో 410 మంది ఇర్రెగ్యులర్ ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటించానని తెలిపారు. తాను ఇర్రెగ్యులర్ ఉద్యోగులను మాత్రమే తొలగించాలని చెప్పినట్లు తెలిపారు. అయితే నేటికీ కూడా ఒక్క ఉద్యోగిని కూడా తొలగిస్తున్నట్లు అధికారిక ఉత్తర్వులు ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు వాళ్లకు కోటిన్నర జీతం పని చేయకుండా ఇవ్వాలన్నారు. ఎండీకి వారిని తొలగించడానికి భయం ఏంటి అంటూ ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి ప్రశ్నించారు.

**అకౌంట్స్ అడిగితే చూపించరా..**

వ్యూహం సినిమా విషయంలో నోటీసు ఇస్తే నేటికీ సమాధానం లేదన్నారు. చైర్మన్‌కు బుక్స్ ఆఫ్ అకౌంట్స్ అడిగితే చూపించరా అని ప్రశ్నించారు. ఏనుగులా ఉండే ఏపీ ఫైబర్ నెట్‌ను పీనుగులా చేశారని మండిపడ్డారు. చివరకు అధికారులు శవాలపై పేలాలు ఏరుకోవాలని చూస్తున్నారన్నారు. 2000 కోట్ల రూపాయల టర్నోవర్ చేయదగ్గ సంస్థ ఇది అని తెలిపారు. అవినీతి వేరు... ద్రోహం వేరన్నారు. పాకిస్థాన్ మాట విని మన అధికారులు ఆయుధాలు కొనకపోతే అది ద్రోహం కిందకు వస్తుందని.. ఏపీ ఫైబర్ నెట్‌లో జరిగేది ఇదే అని అన్నారు. ప్రజలు కట్టే పన్నులు అంటే లెక్కలేనితనం ఇది అని వ్యాఖ్యలు చేశారు.

**విజిలెన్స్ విచారణ**

"కేబుల్ ఆపరేటర్‌లు కొత్త కనెక్షన్‌లకు పర్మిషన్ ఇవ్వమని అడిగితే ఏం చేశారు. వారిని కనీసం లోపలికి కూడా పిలవడం లేదు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సీఎం చంద్రబాబు పెట్టిన శ్రద్ధ కూడా మా అధికారులు ఈ సంస్థపై పెట్టడం లేదు. నేను వచ్చాక విజిలెన్స్ ఎంక్వయిరీకి సహకరించాలని సర్క్యులర్ ఇచ్చాను. మా ఎండీ ఒక్కసారి అయినా విజిలెన్స్ వాళ్లకు కనిపించారా, వారితో మాట్లాడారా. జీవీ రెడ్డి చెప్పిన తరువాత కూడా జీతాలు ఇస్తున్నారు అని ఎవరైనా పత్రికల్లో రాస్తారు అనే నేను ఈ ప్రెస్‌మీట్ పెట్టాను. నేను చేయగలగడమా.. వెళ్ళిపోవడమా చూడాలి. ఈ సంస్థ దివాలా అంచున ఉంది. 600 కోట్లు ప్రజలు డబ్బులు ఈ సంస్థలో వున్నాయి. అధికారులు 10:45 గంటలకు వచ్చి 5 గంటలకు వెళ్ళిపోతే ఎలా... కనీసం ఓనర్ షిప్ తీసుకోరా" అంటూ ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి ప్రశ్నించారు.

# పవన్ పై ఉండవల్లి కొత్త ప్రేమ

**రాజమండ్రి :** మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయ సన్యాసం చేశారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే ఆయన మాత్రం రాజకీయంగా దూరమయినా రాజకీయ సూచనలు చేయడం మాత్రం ఆపుకోలేకపోతున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తరచూ మీడియా సమావేశాల్లో పాల్గొనేవారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రాష్ట్ర విభజన హామీలు, మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ ఇలా అనేక అంశాలపై మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడేవారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పెద్దగా మాట్లాడటం లేదు. అధికారంలోకి వచ్చి తక్కువ రోజులే కావడంతో పెద్దగా స్పందించడం లేదన్నది ఆయన సన్నిహితుల వాదన,2004 నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత వరకూ ఉండవల్లి అరుణ్ కుమార్ ఒకవెలుగు వెలిగారు. రెండుసార్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. వైఎస్ ఆయన సలహాలు స్వీకరించేవారు. వైఎస్ ఆత్మ కేవీపీ రామచంద్రరావు కూడా ఉండవల్లితో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలను వైఎస్ కు చేరవేసేవారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సలహాలు తీసుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన న్యాయవాది కూడా అవ్వడం కారణం. జక్కంపూడి రామ్మోహన్ రావు సాన్నిహిత్యంతో రాజకీయ రంగంలోకి కాలుమోపిన ఉండవల్లి అరుణ్ కుమార్ తర్వాత కాంగ్రెస్ లో కీలకంగా మారారు. అలాంటి ఉండవల్లి అరుణ్ కుమార్. వైఎస్ తనయుడు వైఎస్ జగన్ కూడా ఆయనను సంప్రదించలేదు. జగన్ మైండ్ సెట్ వేరు. ఇక చంద్రబాబుకు ఉండవల్లి అరుణ్ కుమార్ కు మధ్య వైరుధ్యాలున్నాయి. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో



పవన్ కల్యాణ్ ను ప్రశంసించడం మొదలు పెట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పవన్ కల్యాణ్ ఆశాజ్యోతి అంటూ కీర్తించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతల్లో పవన్ కల్యాణ్ చాలా డిఫరెంట్ నాయకుడని ఉండవల్లి అన్నారంటే దువ్వుతున్నట్లే కనిపిస్తుంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రాజకీయాల్లో మనలేమన్న విషయం పవన్ కల్యాణ్ కు తెలుసునని, కానీ, పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడి అందరినీ మెప్పిస్తున్నారని ఉండవల్లి అన్నారంటే అందులో లోతైన అర్థముందని చెబుతున్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ కు బీజేపీ అంటే పడదు. బీజేపీ పొత్తుతో పవన్ ఉన్నారు. అయినా సనాతన ధర్మం అంటూ కాషాయవస్త్రాలు నిరంతరం ధరించే పవన్ కల్యాణ్ ను ప్రశంసిస్తున్నారంటే ఏదో పరమార్థం ఉండి ఉంటుందన్నది అనుకోక తప్పదు. అయితే ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయాల్లోకి తాను రానని చెబుతున్నారు. అంత అవసరం కూడా తనకు లేదంటున్నారు. అంతవరకూ బాగానే ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే ఉండవల్లి మాట్లాడుతుంటారని చెబుతున్నారు. వినే నేత పవన్ కల్యాణ్ ఒక్కడే కావడంతో ఆయనతో తన మనసులో మాట చెప్పుకోవడానికే ఉండవల్లి ఈ రకమైన కామెంట్స్ చేసినట్లు అర్థమవుతుందన్నారు. మొత్తం మీద పవన్ అయినా తన హితోక్తులు వినకబోతారా? అన్న ఆశతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనపడుతుంది.

## 'మద్దతు ధర ఆలోచన అప్పుడే ఎందుకు చేయలేదు?'

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలనే ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు నెలల క్రితమే ఎందుకు చేయలేదని వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మిర్చి రైతులను పరామర్శించే వరకూ మీరు స్పందించ లేదంటే ఏమనుకోవాలని బొత్స నిలదీశారు.'కేంద్ర మంత్రి ఢిల్లీ లో లేనప్పుడు మిర్చి రైతుల కోసం చర్చించడానికి వెళుతున్నామని చెప్పడం ఎంత వరకు సమంజసం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మిర్చి యార్డ్ కు వెళ్ళిన తర్వాత మిర్చి రైతుల ఆవేదన ఈ ప్రభుత్వానికి తెలిసింది. మిర్చి రైతుల సమస్యలను తెలుసుకోవడానికి జగన్ వెళితే... ఆ పర్యటనను ఇల్లీగల్ యాక్టివిటీ అంటున్నారని మండిపడ్డారు. మరి మ్యూజికల్ నైట్ కు వెళ్లడం ఏ యాక్టివిటీ అవుతుందని ప్రశ్నించారు. మిర్చి యార్డుకు వెళ్లవద్దని ఎన్నికల కమిషన్ చెప్పలేదని అన్నారు.

కోడి కత్తి కేసులో జగన్ హాజరుకాకపోతే కోర్టు నిర్ణయం తీసుకుంటుందని బొత్స చెప్పారు. భూ కుంభకోణాలపై వేసిన సిట్ నివేదికను ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల వ్యక్తిగత అజెండాతో మాట్లాడుతున్నారని... రాజకీయాల్లో వ్యక్తిగత అజెండాలకు తావు లేదని చెప్పారు.

సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉందని తెలిపారు.

మద్దతు ధర ఇవ్వాలనే ఆలోచన రెండు నెలల క్రితమే ఎందుకు చేయలేదు..రైతులు, వ్యవసాయం దండగ అనే భావన చంద్రబాబు మనసులో ఇంకా పోలేదు. మిర్చి రైతులను కలవడానికి జగన్మోహన్ రెడ్డి వెళ్లడం ఇల్లీగల్ యాక్టివిటీ అయితే అట్టహాసంగా విజయవాడలో జరిగిన మ్యూజికల్ నైట్ లీగల్ అవుతుందా...? .విశాఖలో జరిగిన భూ కుంభకోణాల పై విచారణ నివేదికల ను బహిర్గతం చెయ్యాలి. బురదజల్లడం కాదు ఆరోపణలు నిరూపించాలి...ఆ బాధ్యత ప్రభుత్వానిదే. జెడ్ కేటగిరీలో వున్నమాజీ ముఖ్యమంత్రి భద్రత ఎందుకు కుదిరించారు అని గవర్నర్ ఆశ్చర్య పోయారు. జగన్ భద్రత తనకు సంబంధం లేదని చెబుతున్న ముఖ్యమంత్రి.....మిర్చి యార్డ్ సందర్శనకు వెల్లడం ఇల్లీగల్ అని ఎలా చెబుతారు' అని బొత్స సూటిగా ప్రశ్నించారు.

## ఇక ఫుల్ టైమ్ పాలిటిక్సేనా

-మొదటిపేజీ తరువాయి

ఒక దర్శకుడు పవన్ కల్యాణ్ తో సమావేశమై కథ వినిపించడానికి సిద్ధమవ్వగా అందుకు పవన్ సున్నితంగా తిరస్కరించినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. తాను ఇకపై సినిమాలు చేయదలచుకోలేదని, ప్రస్తుతం తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్నానని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి ఉన్నందున సినిమాలకు ఇకపై సంతకం చేయనని చెప్పినట్లు తెలిసింది. పవన్ సన్నిహితుడు తివిక్రమ్ కూడా ఈ విషయాన్ని తన సన్నిహితుల వద్ద చెప్పడంతో ఇందులో నిజముందని అనుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏపీ ప్రజలు తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, తాను రాజకీయాల్లో ఎదిగి తిరిగి ఓడి వెనుదిరగడానికి పవన్ ఇష్టపడటం లేదు. జనసేన పార్టీ పెట్టినప్పుడే తాను ఇరవై ఐదేళ్లు రాజకీయాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు పవన్ కల్యాణ్. అనుకున్నట్లుగానే పదో ఏడాది ఆయన ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే తాను అనుకున్న పనులన్నీ పూర్తి చేయలేకపోతున్నారు. ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీలతో పాటు కొన్ని కీలక, సున్నిత అంశాలను కూడా పరిష్కరించడానికి ఆయన సతమతమవుతున్నారు. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడంతో ప్రభుత్వంపై కూడా ఆయన వత్తిడి తేలేకపోతున్నారు.. ప్రధానంగా యువతకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నాననే బాధ అయనలో కనపడుతుందంటున్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారికి పది లక్షల రూపాయల వరకూ రుణం మంజూరు చేసేదానిపైనా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారు. దీంతో అధికారులతో నిరంతరం చర్చలు జరుపుతుండటం, భోజనం చేసే సమయం కూడా లేకపోవడంతో ఆయన అనారోగ్యం పాలవుతున్నారు. జ్వరం, స్పాండిలైటిస్ తో బాధపడుతూ ఆయన ఇటీవల పుష్కర స్నానానికి వెళ్లిన ఫొటోలతో పవన్ బాడీ షేమింగ్ కూడా సోషల్ మీడియాలో గురయ్యారు. దీంతో? ఆయన పూర్తిగా సినిమాలకు స్వస్తి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. నిజంగా ఇది పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్.

## ఈ చెట్టు 33 లక్షలట...

**రాజమండ్రి :** దేశ విదేశాలకు చెందిన విభిన్న మొక్కలతో కనువిందు చేసే కడియం నర్సరీలో ఏదో ఓ ప్రత్యేకత కనిపిస్తూనే ఉంటుంది.. అందుకే భారత కుబేరుడు ముఖేష్ అంబానీ అంతటి వాడే నేరుగా తన వారిని కడియం పంపించి తాను గుజరాత్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన పార్కులో ఇక్కడి నుంచే లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను తీసుకెళ్లారు... ఒకప్పుడు దేశీయ జాతులకు చెందిన మొక్కలను అభివృద్ధి చేసే పద్దతి నుంచి మరికొన్నాళ్లకు విదేశీజాతుల మొక్కలను కడయం నర్సరీల్లోనే అభివృద్ధి చేసే స్థాయికి చేరుకున్నారు ఇక్కడి రైతులు. విభిన్నంగా ఆలోచించి ఏకంగా విదేశాల్లో వందేళ్ల వయసున్న మొక్కలను ప్రత్యేక కంటైనర్లు ద్వారా ఇక్కడికి రప్పించి అంతర్జాతీయ స్థాయి నర్సరీ మార్కెట్‌తో పోటీపడుతున్నారు.. ఇదిలా ఉంటే కడియం నర్సరీలో ఇప్పుడు ఓ అరుదైన ఏళ్లనాటి చెట్టు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. ఎన్నో వెరైటీ బోన్సాయ్ మొక్కలను అభివృద్ధి చేసి నర్సరీల నిండానింపిన అనుభవం ఉన్న కడియం నర్సరీ రైతులు తాజాగా తీసుకువచ్చిన భారీ ఆకారంగల బోన్సాయ్ చెట్లతో వృక్ష ప్రేమికులను అమితంగా ఆకర్షిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలోని కడియంలో శ్రీ శివాంజనేయ నర్సరీ రైతు మల్లు పోలరాజు మూడు రోజుల క్రితం విదేశాల నుంచి వీటిని తీసుకొచ్చిన చెట్లు ఇప్పుడు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. భారీ ఆకారంలో కలసాన్ని పోలి ఉన్న ఈ భారీ వృక్షాలు అందర్నీ అబ్బుర పరుస్తున్నాయి. ఈ చెట్టును "సిల్క్ ఫ్లోస్ ట్రీ అని పిలిచే దీని శాస్త్రీయ నామం. వీటిని ప్రత్యేక కంటైనర్ ఉంచి 75 రోజుల క్రితం షిప్ లో వేస్తే చెన్నై నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు. దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయాలు చేపడుతున్నారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుకుంటుంటారని నర్సరీ యజమాని తెలిపారు. ఈ చెట్టు వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉంటుందని చెప్పారు.. కడియం నర్సరీలో ఉన్న ఈ చెట్లు ఇటీవలే హైదరాబాద్‌లోని చిలుకూరు సమీపంలో నిర్మించిన ఎక్స్‌పీరియం లో ఉన్నాయట.. సాధారణంగా బోన్సాయ్ మొక్కలు అంటేనే చాలా ఖరీదైనవిగా చెబుతుంటారు. ఇంత ఖరీదు ఎందుకు అంటే ఏళ్ల తరబడి వీటిని ఓ ప్రత్యేక రూపంలోకి మళ్లించేందుకు చాలా ప్రయాస పడుతుంటారు. అంతేకాకుండా కొన్ని ప్రత్యేక వాతావరణంలో కూడా వీటిని కాపాడుకోవాల్సి ఉంటుంది.. కావాల్సిన ఆకృతిలోకి మలిచేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది.. అయితే ఇప్పుడు కడియం నర్సరీలో దర్శనమిస్తున్న ఈ అరుదైన వృక్షం సొంతం చేసుకోవాలంటే మాత్రం కళ్లు బైర్లు కమ్మాల్సిందే.. ఈ అరుదైన చెట్లు విషయానికి వస్తే ఒక్కొక్కటి రూ.35 నుంచి 40 లక్షలు ఉంటాయి.కాగా, నర్సరీలో ఉన్న ఈ చెట్టు ధర రూ.33 లక్షలు అని నర్సరీ యజమాని తెలిపారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పువ్వులు పూస్తాయి. అప్పుడు మరింత శోభాయమానంగా నీ మొక్కలు సందర్శకులను అలరిస్తాయి. ప్రపంచ నర్సరీ రంగంలో ఏమాత్రం తీసి పోమని చాటి చెప్పడానికే వీటిని ఇక్కడకు తీసుకొచ్చినట్లు నర్సరీ రైతు మల్లు పోలరాజు తెలిపారు.

## వైసీపీకి సేనాని సెగ...
## పవన్ పై కామెంట్స్ కు దూరం

**విజయవాడ :** ఎన్నికల్లో అంత ఘోరంగా ఓడడానికి కారణాలేంటని విశ్లేషించుకుంటున్న టైమ్‌లో ఆ ఒక్కడి జోలికి వెళ్లకుంటే బాగుండేదని..నేతల తమ మనోగతం బయటపెట్టారట. పవన్‌ను పర్సనల్‌గా అటాక్ చేయడం వల్లే కాపులు తమకు దూరమయ్యారని భావిస్తున్నారట వైసీపీ నేతలు. సేనానిని విమర్శించడం వల్ల యూత్ ఓట్లు కూడా తమకు పోలరైజ్ కాలేదని అనుకుంటున్నారట. పలువురు నేతల సూచనల ప్రభావమో..లేక వైసీపీ అధినేతే వాస్తవాలను గమనించారో తెలియదు కానీ..సేనాని జోలికి మాత్రం వెళ్లడం లేదంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు పవన్ లక్ష్యంగా మాటల తూటాలు పేల్చేవారు వైసీపీ నేతలు.


# సంపాదకీయం

## లక్ష్యాలకు దూరంగా పర్యావరణ పరిరక్షణ సదస్సులు

ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలపై ఐక్యరాజ్యసమితి గత సంవత్సర కాలంలో నాలుగు సదస్సులు జరిపింది. అందులో ముఖ్యమైనది, నవంబర్-డిసెంబర్ (2024)లో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్-సి.ఒ.పి)-29. అది 'బాకు' నగరం (అజర్ బైజాన్)లో జరిగింది. ఈ నగరం వింతగా సముద్రమట్టం కంటే కిందనుండే ప్రదేశం. వాతావరణ తీవ్రతలకు వేగంగా గురయ్యే ప్రదేశాలలో ఇదొకటి. ఈ సమావేశాలు 2023లో జరిగిన దుబై నగర (అరబ్ ఎమిరేట్స్) కాప్-28కి కొనసాగింపుగా జరిగాయి. అదేవిధంగా 2024లో జీవ వైవిధ్యత సంరక్షణపై కొలంబియాలోనూ, భూముల ఎడారీకరణ, కరువుపై సౌదీ అరేబియాలోనూ, ప్లాస్టిక్ వాడకంపై దక్షిణ కొరియాలోను చర్చలు జరిగాయి. ఈ సదస్సులలో వివిధ దేశాల (193) ప్రభుత్వ ప్రతినిధులు, విధాన నిర్ణయ నిపుణులు, పరిశ్రమాధిపతులు, స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశాల ద్వారా అనుకొన్న లక్ష్యాలు సాధించే దిశగా అన్ని దేశాలు కృషి చెయ్యాలని, వాటికి తగిన సాంకేతికాలు, ఆర్థిక దన్ను సదరు దేశాల మధ్య విస్తరించబడాలని ఐక్యరాజసమితి ప్రణాళిక రూపొందించింది. ఈ నాలుగు సదస్సులు ఎప్పటిలాగే లక్ష్యాలకు దూరంగానే ముగిశాయి. ఈ నాలుగు అంశాలు ఒకదానికొకటి ముడిపడి వున్నాయి. జీవ వైవిధ్యతకు కలుగుతున్న సంక్షోభం పర్యావరణ పరిరక్షణతో ముడిపడి ఉంది. అలాగే పర్యావరణ పరిరక్షణలో కీలకమైన సాంకేతికాల వినియోగంతో ముడిపడి వుంది. ప్లాస్టిక్ వాడిక సామాజిక అంశాలు, భూ భాగాల క్షీణత కూడా పర్యావరణ పరిరక్షణతో ముడిపడి వున్నది. వీటివల్ల వలస వాదుల పీడనకు గురైన జాతులు, వర్ధమాన దేశాలు (బీద దేశాలు) అధికంగా నష్టపోతున్నాయని అర్థమౌతూనే వుంది. ఈ సంక్షోభాలు తీవ్రమౌతూనే ఉన్నాయి. ప్రపంచం ప్రమాదపుటంచుల్లోకి నెట్టబడుతున్నదని అనుభవాలు తెలుపుతూనే ఉన్నాయి. ఈ రకమైన చర్చలు గత 35 సంవత్సరాలుగా వివిధ దేశాల్లో జరపటం ఆనవాయితీగా మారింది. ఆచరణకు నోచుకోని తీర్మానాలను రూపొందించటమూ మానటం లేదు. గత సంవత్సరం జరిగిన ఈ నాలుగు సమావేశాల చర్చలు కూడా సమస్య పరిష్కార దిశలో లేవనే చెప్పాలి. ఒకవేళ పరిష్కారాలు సూచించినా, అవి ఆచరణకు అనుకూలమైనవని ఎక్కువ మంది భావించలేకపోతున్నారు. కారణమేంటి? ధనిక దేశాలకు, పేద దేశాలకు మధ్య ఉన్న అవసరాలు, అవకాశాలు భిన్నంగా ఉండటం ముఖ్య కారణమని తెలుస్తూనే ఉంది. అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ధనిక దేశాలు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడంలేదు. దానికి ముఖ్య కారణం అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఉన్న 'పోటీ', రాజకీయ ఎత్తుగడలు, ప్రపంచాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలనే హస్వ దృష్టి. అలాగే పూర్తిగా కార్పొరేట్ల పరిష్వంగంలో చిక్కుకున్న ప్రభుత్వాధినేతలు. కొలంబియాలో జరిగిన జీవ వైవిధ్యతను కాపాడుకొనే చర్చలు విఫలం కావటానికి మూలం, భూ వనరులను, సాంకేతికాలను వినియోగించే విధానాల పరమైన విభేదాలు. దక్షిణ కొరియాలో జరిగిన ప్లాస్టిక్ వినియోగం వల్ల వాటిల్లే ప్రమాదంపై చర్చల్లో వాణిజ్య కార్పొరేట్లకు పర్యావరణ ఉద్యమకారుల మధ్య అంతరం. అలాగే "బాకు" నగరంలో జరిగిన చర్చల్లో, పెట్రోలు ఉత్పత్తి దేశాల మధ్య, బొగ్గుపై ఆధారపడుతున్న దేశాల మధ్యనున్న విరుద్ధ అవగాహనలు, సాంకేతికాల విస్తరణకు సిద్ధపడని కార్పొరేట్ సంస్థల అభిప్రాయాలు%ా%వెరసి సరైన తీర్మానాలకు నోచుకోలేదు. ప్లాస్టిక్ ఎగుమతుల వల్ల ఆర్థిక లబ్ధి పొందుతున్న దేశాలు, తమకు అనుకూలమైన ప్రతిపాదలను చేశారు. అలానే శిలాజ ఇంధనాలు (పెట్రోలియం) ద్వారా ఆర్థిక వ్యవస్థను నడిపే దేశాలు వాటి నియంత్రణ విషయంలో సుముఖంగా లేవు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు కావాల్సిన ఆర్థిక సహకారమిచ్చేందుకు మిగతా దేశాలు సుముఖంగా లేవు. అనగా సాలీనా 700 బిలియన్ డాలర్ల ఖర్చుకు జీవ వైవిధ్యత వున్న బడుగు దేశాలు వెనకాడుతున్నాయి. వాతావరణ తీవ్రతల్ని అదుపులో ఉంచేందుకు కావాల్సిన 1.3 ట్రిలియన్ డాలర్ల సహాయాన్ని ధనిక దేశాలు ఇవ్వటానికి సిద్ధంగా లేవు. పైగా ప్రభుత్వేతర సంస్థలు, వ్యాపార వ్యవస్థలు (ధనిక దేశాల్లోవి) ఈ నిధిని సమకూర్చే విధంగా ప్రయత్నం చేయగలవని, అప్పటి వరకు కేవలం 300 బిలియన్ డాలర్లకు అందించగలమని ధనిక దేశాల ప్రతినిధులు చెప్పారు. ధనిక దేశాలకనుకూలంగానే తీర్మానాలు రూపొందాయి. అయినా ఆ నిర్ణయాలు ఆచరణలో అమలుకావడం కష్టమన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. కోపెన్‌హెగెన్, డెన్మార్క్ (2009) సదస్సుల నిర్ణయం ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలు, 2020 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు 100 బిలియన్ డాలర్ల నిధి సమకూర్చాలి. అయితే ఆ నిధి 2022 వరకు కూడా సమకూర్చబడలేదు. తరువాత అందించిన నిధితో అనుకున్న ప్రణాళికలను అమలు చెయ్యటంలో విఫలమైనాయి. కొనసాగింపుగా జరిగిన పారిస్ సదస్సు నిర్ణయాల అమలు అమెరికా వలన వెనకబడిపోయింది. కాప్ 28 (దుబై) ప్రకారం నిధి సమకూర్చటంలో అభివృద్ధి చెందిన దేశాల పాత్రను స్పష్టంగా తేల్చబడ్డది. ఆ సమావేశానికి అధ్యక్షుడైన సుల్తాన్ అహ్మద్ ఆల్బర్ (యు.ఎ.ఇ పారిశ్రామిక మంత్రి, అబుదాబి ఆయిల్ కంపెనీ యజమాని) తన వ్యక్తిగత పలుకుబడితో నిధికి తగిన వనరులను సమకూర్చటం మొదలెట్టాడు. ఈ నేపథ్యంలో కాప్ 29 సమావేశం 1.3 ట్రిలియన్ డాలర్ల నిధిని సమకూర్చాలని ఎక్కువ దేశాలు (భారత దేశంతో సహా) కోరాయి. ఆ నిధిని 2030 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు అందించాలని తీర్మానించాయి. కాని అభివృద్ధి చెందిన దేశాలు కేవలం 300 బిలియన్ డాలర్ల నిధినే 2035 నాటికి సమకూరుస్తామని తేల్చాయి. మరి వర్ధమాన దేశాల ఆచరణ ఎలా వుంది? దానికి ఉదాహరణగా భారతదేశ అనుభవాన్ని చూద్దాం. మాంట్రియల్ (కెనడా) సమావేశం (2009) నుండి ఈ చర్చల్లో భారతదేశం పాల్గొంటూనే ఉంది. ఆ తీర్మానంలో పేర్కొన్న "ఓజోన్ పొర రక్షణ" కార్యక్రమానికి తగిన ప్రణాళికల్ని అమలు జరుపుతామని నొక్కిచెప్పింది. అయితే అది అమలు చెయ్యటంలో చాలా దేశాల మాదిరి భారతదేశం వెనకబడ్డది. శిలాజ ఇంధనాల వాడకంలో, వ్యవసాయ రసాయనాల వినియోగంలో, క్లోరోఫ్యూరో కార్బన్లను నియంత్రించటంలో విఫలమైంది. అందుకే ఇప్పుడు 1.3 ట్రిలియన్ డాలర్ల నిధి కోసం, సంక్షోభపు అంచుల్లోకి నెట్టబడ్డ దేశాల మాదిరిగా ఎదురు చూస్తున్నది. అందులో 600 బిలియన్లు గ్రాంట్ రూపంలోనూ, టెక్నాలిజీల పరంగానూ ఉండాలని కోరుతున్నది. పైగా 2026 నాటికి "భారత కార్బన్ బడ్జెట్" రూపొందుతుందని చెప్పుకొచ్చింది. అయినా మనం బొగ్గును వదల్లేం! పెట్రోలియం దిగుమతుల్ని తగ్గించలేం. ప్లాస్టిక్ వస్తువుల్ని అదుపు చెయ్యలేం. ఫ్లెక్సీలు లేకుండా బతకలేం. జీవ వైవిధ్యమున్న ప్రాంతాల్ని, ముంపు భూముల్ని రక్షించలేం. 2022-2024ల్లో సంభవించిన తుఫాన్లు, వేసవి తాపాలు మనల్ని హెచ్చరిస్తున్నా, మన లక్ష్యం వాణిజ్య కార్పొరేట్లకు రాయితీలు, ఓటర్లకు తాయిలాలు! అందుకే మనం "హిపోక్రసీ" ప్రహసనంలో ప్రముఖులం.

# నేటి తరానికి ఆదర్శం కొండా వెంకటప్పయ్య వ్యక్తిత్వం

ఆయన విలువలతో కూడిన నిబద్ధ త కలిగిన రాజకీయ నాయకుడు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ముకొన్న దయా హృదయుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, దేశభక్త బిరుదాంకి తుడు. ఆయనే నిస్వార్థానికి నిలు వెత్తు రూపం కొండా వెంకటప్పయ్య. దృఢ సంకల్పం, నిర్మలమైన ప్రవర్తన, అసమాన ధైర్యం, నిశ్చల మైన దీక్షా దక్షత, అరమరకలేని అమాయకత్వం, నిరాడంబర వ్యక్తిత్వం కలగలిపినదే కొండా వెంకటప్పయ్య జీవితం. శ్రోత్రియ కుటుంబంలో జన్మించినా, సనాతన సాంప్రదాయాల పరిధిని అతిక్రమిం చిన భిన్న మనస్తత్వం ఆయనది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం నెరపిన నాయక త్వం ఆయనది. కృష్ణా పత్రికను స్థాపించి తెల్లదొరలపై అక్షర అస్త్ర శస్త్రాలను సంధించిన అక్షర యో ధుడు. గాంధీకే దేశ రాజకీయాల లోకి రాక ముందే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా న్యాయవాద వృత్తిని విడనాడి న త్యాగధనుడు. స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు నెలలలో, 1947 డిసెంబరులో కొండా వెంకటప్ప య్య ...స్వాతం త్ర్యం తరువాత పెచ్చుపెరిగిన అవినీతి గురించి మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖను బట్టి ఆయన తపన అర్థం అవుతుంది. "మనం మన స్ఫూర్తిగా కోరుకొన్న స్వరాజ్యం అనే ఒకే ఒక లక్ష్యం ప్రజలను మీ వెంట నడిపించింది. ఇప్పుడు ఆ గమ్యం చేరుకోగానే ఈ స్వాతంత్ర్య యోధులలో నీతి నియమాలు అంతరించి పోయాయి. రోజురోజు కూ పరిస్థితి దిగజారి పోతోంది. ప్రజలు కాంగ్రెసును దూషిస్తున్నారు. బ్రిటిషు రాజ్యమే మేలంటున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంలో కాంగ్రెసు అవినీతికి ఆలవాలమై పోతున్నది. వారిని అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కాంగ్రెసువారి కట్టడి లో ఉండి పోయింది. పైసా ఆదాయం లేని వారు ఇప్పుడు మహా రాజుల లాగా పెద్దపెద్ద కార్లలో తిరుగు తున్నారు. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ జోక్యం చేసుకోవడం వలన జిల్లా కలెక్టరులూ, రెవిన్యూ అధికారులూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిం చ లేక పోతున్నారు. ఈ పైరవీ కారుల ప్రభావం దుష్ప్రచారం, భయంతో నిజాయితీగల వారు తమ పదవులలో ఉండే పరిస్థితి లేదు." విదేశీ పాలకుల దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగి, స్వతంత్ర భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న అనంతరం కేవలం , నాలుగు మాసాలకే 1947 డిసెం బర్‌లో కాంగ్రెస్ నేతల స్వార్థ చింతన గురించి గాంధీజీకి రాసిన లేఖలోని వ్యథా భరిత హృదయంలో నుండి వచ్చిన బాధతో నిండిన వాక్యాలివి. దీన్ని బట్టి ఆయన నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ భావన గురించి స్పష్టం అవుతుంది. కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 – ఆగష్టు 15, 1949) 1866, ఫిబ్రవరి 22 న పాత గుంటూరులో జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టా పొంది, బందరులో న్యాయ వాద వృత్తిని చేపట్టాడు.




ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్య వంతం చేయడానికి వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణరావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగిం చాడు. న్యాయవాద వృత్తిలో వెంక టప్పయ్య ధనార్జన గురించి ఆయ న పట్టించుకోనే లేదు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ము కొన్నాడు. 1912 మే నెలలో కృష్ణా గుంటూరు జిల్లా రాజకీయ మహా సభ నిడద వోలులో జరిగింది. ఆ సభలోనే కొండా వెంకటప్పయ్య సలహాపై ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు యువకులు 11 తెలుగు జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విషయంలో మంతనా లు జరిపారు. 1913లో అదే స్థాయి లో మహాసభ బాపట్లలో జరిగింది. కొండా వెంకటప్పయ్య సలహా మేరకు మొదటి ఆంధ్ర మహాసభ (ఆంధ్ర) బి.ఎస్.శర్మ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్త ప్రచారం కోసం ఏర్పడిన బృందంలో కొండా వెంకట ప్పయ్యదే ప్రధాన పాత్ర. నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు ఆయనే అధ్యక్షుడిగా ఉండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నిర్దిష్ట కార్యక్రమం రూపొందించాడు. 1917లో రాజ్యాంగ సంస్కరణల విషయమై పరిశీలనలు జరపడానికి మాంటేగ్ – చమ్స్?ఫర్డ్ ప్రతినిధి వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. సదరు ప్రతినిధి వర్గం మద్రాసుకు వచ్చిన. సందర్భంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజన అవసరాన్ని. నొక్కి చెప్పిన ఆంధ్ర ప్రతినిధులలో కొండా వెంకటప్పయ్య ముఖ్యుడు. 1918లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. రాష్ట్ర సాధనలో ఇది తొలివిజయం కాగా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తొలి కార్య దర్శి వెంకటప్పయ్యే. ఆ రోజుల్లో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లా లు కలసిన నియోజక వర్గం నుంచి పోటీ చేసి కొండా వెంకటప్పయ్య మద్రాసు కౌన్సిలుకు ఎన్నిక య్యాడు. సహాయ నిరాకరణో ద్యమం కొనసాగించడానికి వీలుగా కాంగ్రెసు పార్టీ తన సభ్యుల రాజీనామా కోరగానే కొండా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడయ్యాడు. 1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగగా, మహాత్ముని ఆంధ్ర పర్యటన వెంకటప్పయ్య ఆధ్వర్యంలోనే జరిగింది. వేలాది రూపాయల విరాళాలుగా స్వీకరించి స్వరాజ్య నిధికి సమర్పించాడు. పెదనంది పాడు పన్నుల నిరాకరణోద్యంలో పాల్గొన్నందుకు ఆయన మొదటి సారి జైలు శిక్ష అనుభవించాడు.

1923లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబంధు చిత్తరంజన్ దాస్ రాజీనామా వల్ల వెంకటప్ప య్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దుగ్గి రాల గోపాలకృష్ణయ్య అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యా డు. గాంధీజీ తలపెట్టిన ప్రతి ఉద్యమానికి ఆంధ్రలో కొండా వెంక టప్పయ్యే ఆ రోజుల్లో నాయకత్వం వహించేవాడు. ఆంధ్ర ఖద్దరుకు యావద్దేశ ప్రచారం లభించడానికి కొండా వెంకటప్పయ్య కృషి ప్రధాన మైనది. 1933లో మహాత్ముడు ఆంధ్రలో హరిజన యాత్ర చేపట్టి, అనేక గ్రామాలలో హరిజనుల దేవాలయ ప్రవేశం చేయించాడు. భార్య మృత్యు ఒడిలో ఉన్నప్పటికీ కొండా వెంకటప్పయ్య హరిజన సేవలో నిమగ్నుడై తిరుగుతున్నాడని మహాత్మాగాంధీచేత కొనియాడ బడినాడు. 1929లో సైమన్ కమిషన్ రాక సందర్భంలో, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు కొండా వెంకట ప్పయ్య జైలు శిక్షలు అనుభవిం చాడు. 1937లో జరిగిన ఎన్నికల్లో అతను మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యాడు. భాషా ప్రాతిపదికన మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజిం చాలని కొండా వెంకటప్పయ్య శాసన సభలో ప్రవేశ పెట్టిన తీర్మా నం ఏకగ్రీవంగా నెగ్గింది. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో 1920 నుండి 1949లో మరణించే వరకు ఆంధ్ర దేశమే తానుగా వ్యవహరించి ఆంధ్రుల అభిమానానికి పాత్రుడైన గొప్ప వ్యక్తి వెంకటప్పయ్య. ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సభకు కూడా అధ్యక్షుడిగా పని చేశాడు. అఖిల భారత చరఖా సంఘానికి జీవిత కాలం సభ్యుడిగా ఉన్నాడు. గ్రంథాలయోద్యమానికి తోడ్పడ్డాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో, కాంగ్రెస్ పార్టీ లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉన్న కొండా, స్వార్థ రాజకీయ నాయకుల మూలంగా తన ప్రతిభకు, త్యాగానికి సముచిత స్థానం పొందలేక పోయాడు. కొండా వెంకటప్పయ్య 1949 ఆగష్టు 15 న దేశ స్వాతంత్ర్య దినాన లోకాన్ని ఈ వదిలి వెళ్లాడు. ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం కావాలి.

# విశ్వవిద్యాలయాల వ్యవస్థాపకుడు

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 ౦ ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/మౌలానాల వంశం నుండి వచ్చారు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారత దేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. 1890 లో అయన తమ కుటుంబంతో కలకత్తా వచ్చారు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించారు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నారు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నారు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందారు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశారు. స్వయంగా కవి సాహితీవేత్త అయిన ఆయన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశారు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్‌కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఆసమయంలో విప్లవవాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించారు. 1912 లో మౌలానా అబుల్



కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు. మౌలానా ఆజాద్, గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయినారు. ఆయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలుశిక్ష అనుభవించారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చింది. అంతేకాదు ఆయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్ప బడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును "జాతీయ విద్యా దినోత్సవం"గా నిర్ణయించింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశా రు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించారు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చారు. అలాగే "ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలి. లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరు" అని అబుల్ కలామ్ ప్రాథమిక విద్య గురించి వివరించారు. అంతే కాదు, ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొచ్చారు. ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (యుజిసి)ని విద్యా మంత్రిత్వ శాఖ 1953లో స్థాపించింది. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించ బడింది. ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి, భవిష్యత్ సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఐటిల సామర్థ్యాన్ని నమ్ముతారు. "ఈ ఇన్స్టిట్యూట్ స్థాపన దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని మౌలానా ఆజాద్ పేర్కొన్నారు. గాంధీజీ ఆయనను "భారత ప్లాటో" అని, గాంధీ , నెహ్రూ ఆయనను మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది.

# కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఎస్ ఆర్ ( ఇ)డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి..

**విజయనగరం జిల్లా, శృంగవరపుకోట మండలం, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** జి వామనమూర్తి డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్లకు వాహన మిత్ర వెంటనే ఇవ్వాలని జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తేదీ 21 2 2025 నఉదయం 10 గంటలకు ఎస్.కోట సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో కండి పల్ల భీముదు అధ్యక్షతన ఆటో డ్రైవర్ల విస్తృత సమావేశం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులపై కొత్త చట్టాలు జీవోలు చేసి డ్రైవర్లకు జీవన ఉపాధి లేకుండా చేస్తున్నయని మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వం ప్రమాదాల నివారణ పేరుతో 8 9 4 3 నూతన మోటార్ యాక్ట్ చట్టం 106(1)(2) ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఆటో అండ్ మోటార్ వాహనాలు ఎఫ్ సి లు ను ప్రైవేటు కరణ చేస్తూ విడుదల చేసిన జి ఎస్ ఆర్ డాట్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ టోల్ పంజా ఫీజులను 30 శాతానికి తగ్గించి రవాణా రంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు చేస్తామని జరీమాణాలు పెంచే జీవో నెంబర్ 21 31 రద్దు చేస్తామని డీజలు పెట్రోల్ ధరలు తగ్గిస్తామని వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని డ్రైవర్ల వ్యక్తిగత ప్రమాద బీమా 10 లక్షలు రూపాయలు అమలు చేస్తామని హామీ ఇచ్చి 9 నెలలు గడిచిన ఒక హామీ అమలు చేయలేదని మండిపడ్డారు ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ఫిబ్రవరి నెలలో జరుగును




శాసనసభ సమావేశాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు మార్చి 4న రాష్ట్రవ్యాప్తంగా జరుగు ధర్నాలు జయప్రదం చేసి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు ఆటో లెఫ్ట్ సిలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని ఆర్ అండ్ బి రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వం టోల్ గేట్లు పెట్టాలన్న ప్రతిపాదన విరమించాలని డిమాండ్ చేశారు ఆటోలపై పెండింగ్ ఉన్న పోలీస్ ఆర్టీవో ఈ చలనాలు రద్దుచేసి ఆటో డ్రైవర్ కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన తో కూడిన సంక్షేమ బోర్డు చేసి ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాలు కోరారు లేని పక్షంలో ఆందోళన చేపడతాను హెచ్చరించారు కార్యక్రమాలు బి సురేష్ పి నరసింహ స్వామి పాండు జి కృష్ణ ఆర్ సన్యాసి దేవుడు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్ పాల్గొన్నారు ఇట్లు కె భీముడు ఆటో డ్రైవర్స్ యూనియన్ నియోజకవర్గ కన్వీనర్..

# పోక్సో నిందితుడికి ఒక సంవత్సరం ఖైదు, రూ. 1000/-ల జరిమానా..

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషనులో 2019 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం మరియు గ్రామానికి చెందిన వసంత రామకృష్ణ (26సం.లు)కు విజయ నగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే. నాగమణి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.1000/- లు జరిమానా విధిస్తూ ఫిబ్రవరి 21న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్ తెలిపారు.



విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం మరియు గ్రామానికి చెందిన వసంత రామకృష్ణ అనే వ్యక్తి 2019 సంవత్సరంలో ఒక స్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఒక మైనరు బాలికను వెంటపడుతూ నమ్మించి మోసంచేసి లైంగిక నేరానికి పాల్పడ్డాడని ఎస్.కోట పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ కె.నీలకంఠం కేసు నమోదు చేసారన్నారు. ఈ కేసులో అప్పటి ఎస్.కోట సిఐ బి.శ్రీనివాసరావు దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ఎస్.కోట పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు వి.నారాయణమూర్తి సకాలంలో సాక్షులను, ఆధారాలను న్యాయ స్థానంలో ప్రవేశపెట్టగా, నిందితుడిపై నేరారోపణలు రుజువు కావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడు వసంత రామకృష్ణకు ఒక సంవత్సరం కారాగారం మరియు రూ.1000/- ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారన్నారు. నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్ట ఖజానారావు వాదనలు వినిపించగా, ఎస్.కోట ఇన్స్పెక్టరు వి.నారాయణమూర్తి పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబుల్ పి. రామ, సి.ఎం.ఎస్. హెడ్ కానిస్టేబులు సిహెచ్. రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరుపర్చారన్నారు. పోక్సో కేసులో నిందితులకి శిక్షపడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# రైతులు అధైర్యపడవద్దు

ప్రతీ ఒక్క ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు

**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం దవలపేట గ్రామంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు శుక్రవారం నాడు ఓ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పలు సమస్యలను విన్నవించారు. వాంద్రంగి, ఆనందపురం, సంతవురిటి , దవలపేట , చిట్టి వలస , పాలఖండ్యాం తదితర గ్రామాలలో ధాన్యం కొనుగోలు చేయక కల్లాలలోనే ధాన్యం దర్శనమిస్తుందని దవలపేట మాజీ సర్పంచ్ , విజయనగరం పార్లమెంటరీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు తో పాటు టంకాల విజయ బాబు ఎమ్మెల్యే కు తెలిపారు. తక్షణమే ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తక్షణమే అధికారులతో మాట్లాడి ,ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టమని ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని ,రైతులు పండించిన ప్రతీ ఒక్క గింజకు కూటమి ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పిస్తుందని అన్నారు. రైతన్నల శ్రేయస్సే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట్ బానోజీ నాయుడు, రణస్థలం మండల పార్టీ అధ్యక్షులు లంక శ్యాం, లావేరు మండల పార్టీ అధ్యక్షులు ముప్పుడు సురేష్ ,వాంద్రంగి సర్పంచ్ సాకెటి నాగరాజు , మెట్టవలస సర్పంచ్ కామోజుల సీతారాం ,బొట్ల భాస్కర రావు పలువురు కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .

# కంచరాన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్

**జి సిగడాం ,ప్రజాజ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం దవలపేట గ్రామ మాజీ సర్పంచ్ , విజయనగరం పార్లమెంటరీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కంచరాన సూరం నాయుడు మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైయ్యారు. ఈ విషయం తెలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నదుకురిటి ఈశ్వరరావు సూరన్న నాయుడు కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. సూరన్న నాయుడు మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట్ బానోజీ నాయుడు, రణస్థలం మండల పార్టీ అధ్యక్షులు లంక శ్యాం, లావేరు మండల పార్టీ అధ్యక్షులు ముప్పుడు సురేష్ ,వాంద్రంగి సర్పంచ్ సాకేటి నాగరాజు , మెట్టవలస సర్పంచ్ కామోజుల సీతారాం ,బొట్ల భాస్కర రావు పలువురు కూటమి నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.



## విద్యార్థుల ఆత్మహత్యలపై సిబిఐ చేత విచారణ జరిపించాలి



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కూటమి ప్రభుత్వం స్పందించడంలేదని అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రైవేట్ విద్యాసంస్థలలో వేదింపులు తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకుని సీజ్ చేయాలని విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రంలో విద్యార్థులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు ఈకార్యక్రమంలో మణికంఠ గోపినాథ్ భాస్కర్ రాము రమేష్ రెడ్డి అశోక్ బాబు నాగేంద్ర నాగరాజు పాల్లోన్నారు హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు,బి. మోహన్ నాయక్

## వివేకానంద డిగ్రీ కళాశాలలో ఘనంగా స్కిట్ కాంపిటీషన్...

**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** వివేకానంద డిగ్రీ కళాశాలలో సమాజంలో ఉన్న సమస్యలపై స్కిట్ కాంపిటీషన్ జరిపించడం జరిగింది. దీనిలో సుమారు 350 మంది డిగ్రీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దీనిలో డ్రగ్స్ అడిక్షన్ కు సంబంధించినటువంటి టాపిక్ ఫస్ట్ ప్రైజ్ ను మరియు వ్యాల్యూ ఆఫ్ ఎడ్యుకేషన్ సెకండ్ ప్రైజ్ ను, మరియు లవ్ ఇస్ నాట్ లైఫ్, లైఫ్ ఈజ్ మోర్ దెన్ దట్ అనే టాపిక్కు థర్డ్ ప్రైజ్ రావడం జరిగింది. దీనికి కళాశాల రెస్పాండెంట్ సిహెచ్ ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత ను బయటకు తీసుకురావడానికి ఎటువంటి కార్యక్రమాలు చాలా అవసరమని తెలియజేయడం జరిగింది. కళాశాల మున్సిపల్ ఎం భాస్కరరావు మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి సమస్యలు విద్యార్థులు తెలుసుకొని మరియు వాటి పరిష్కారం మార్గంలోనూ కూడా కనుక్కోవడానికి ఇటువంటి కార్యక్రమాలు చాలా చక్కగా ఉపయోగపడతాయని తెలియజేశారు..



## ఆప్కాస్ రద్దు - ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు - ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలి డిమాండ్

**సాధనకై మున్సిపల్ కార్మికుల దశలవారీ ఉద్యమం చేపడతామని గుంటకల్ సిఐటియు అనుబంధ పారిశుద్ధ కార్మికుల సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది.**



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈ సమావేశానికి అధ్యక్షునిగా జగదీష్ వహిస్తూ.. ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ , మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎటిఎం నాగరాజు సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు నరసయ్య మాట్లాడుతూ.ఆప్కాస్ రద్దు - ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు - ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలి డిమాండ్ సాధనకై మున్సిపల్ కార్మికుల దశలవారీ ఉద్యమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తూ. స్థానిక సమస్యల పైన వెంటనే పరిష్కరించకపోతే ఈనెల 26 లోపు సమ్మె చేపడతామని స్థానిక ఉండే అధికారులను హెచ్చరించారు. ప్రధానంగా కార్మికులకు పరకలు పనిముట్లు తోపుడుబండ్లు సబ్బు బట్టలు ఇవ్వాలని పల్లుసార్లు కమిషనర్ గారికి విన్నవించుకున్న నిరసన తెలియజేసిన కమిషనర్ గారు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని. అడగకపోయినా ఇవ్వవలసిన పనిముట్లను మూడు సంవత్సరాలు ఈకపోవడం సిగ్గుచేటని తెలియజేశారు. సరెండు లీవులు, ఇంక్రిమెంట్లు, హరియర్స్ బిల్లులు ఏవైతే పెండింగ్లో ఉన్నాయో వెంటనే పూర్తి చేయాలని, పట్టణ విస్తరణ అనుగుణంగా కార్మికుల సంఖ్య 150 మంది పైగా పెంచాలని, 60 సంవత్సరాల దాటిన కార్మికులకు, లేదంటే మరణించిన కార్మికులకు వారి కుటుంబంలో ఒకరిని ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమస్యలన్నీ పరిష్కరించలేకపోతే రాబోవు రోజుల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. రంగనాయకులు, ఎర్రమ్మ, కృష్ణ, దాసు, సామెల్ హనుమంతు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను మానుకోండి

-బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చిన పామిడి టీడీపీ నాయకులులి



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి :** మండలం నందుగల టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి గుంతకల్లు శాసన సభ్యులుగా గుమ్మనూరు జయరామ్ ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి వైసీపీ నాయకులు గుమ్మనూరు జయరామ్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇటీవల సాక్షి దినపత్రిక లో పామిడి లో నూతన కూరగాయల మార్కెట్ పై అసత్య వార్తలు ప్రచురించారని కేవలం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ పామిడి పట్టణం లో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు సాక్షి పత్రికను అడ్డుపెట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తున్నారని పామిడి పట్టణం లో అభివృద్ధి పనులు జరిగాయో లేదో బహిరంగ చర్చకు రావాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పామిడి మండల, పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సామూహిక ఎలుకల నిర్మూలనకు ఎలుకల మందు పంపిణీ.



**పాలకొల్లు. ఫిబ్రవరి 21. ప్రజా జ్యోతి. (కొట్టి రామం)** పోడూరు మండలంలో సామూహిక ఎలుకల నిర్మూలనకు శుక్రవారం ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద రైతులకు బ్రోమోడయల్ ఎలుకల మందును వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి జి సత్యనారాయణ పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని జిన్నూరు వేడంగి గ్రామాలలో ఎలుకల మందు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రైతులు తమ పొలాలలో ఎలుకల నిర్మూలనకు ఎలుకల మందు నూనె,నూకలు కలిపి ఇచ్చిన విషపు ఎరని పొట్లాలుగా కట్టి ఎలుకల బొరియల వద్ద ఉంచాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి సూచించారు.

## చిత్రకారుడు నేలపూడి శ్యాంబాబుకు అరుదైన గౌరవం



**పోడూరు, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి న్యూస్.** గుంటూరులోని క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ వారు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ వారి సహకారంతో 19వ జాతీయ చిత్రలేఖన పోటీలు ఈనెల 16న నిర్వహించారు. ఈ పోటీలలో పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పెనుమదం గ్రామానికి చెందిన చిత్ర కళాకారుడు నేలపూడి శ్యాంబాబు 4వ బహుమతికిఎంపికయ్యారుదీంతో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన బహుమతులప్రధానోత్సవం కార్యక్రమంలోముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ జాయింట్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ తన్నీరు చేతుల మీదగా శ్యాం బాబుకు అవార్డును అందజేసే సత్కరించారు. ప్రముఖ చిత్రకారుడు, శిల్పి డాక్టర్ జివై. గిరి, సెంట్రల్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ రాజేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రవికుమార్, అకాడమీ చైర్మన్ డాక్టర్ కెపి బాబు, తదితరులు శ్యాం బాబును అభినందించారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులను గెలిపించాలి..





**అన్నవరం, ఫిబ్రవరి 21:-( ప్రజా జ్యోతి ) రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ ఓటమి నుంచి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎన్డీఏ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజ ఆదేశాల మేరకు శంఖ వరం మండలం అన్నవరం గ్రామంలో నియోజవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు నియోజవర్గ ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు ల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కరపత్రాలు పంచుతూ ఓట్ల అభ్యర్థించారు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి నుండి పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు ఈ సందర్భంగా మెట్ల రమణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారము లోకి వచ్చాక రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు రాబడుతూ రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తూ రాష్ట్ర ప్రగతి కోసం పనిచేస్తున్నారని అలాంటి నాయకుడికి యువత అంతా అండగా ఉండాలని రమణబాబు కోరారు ఎన్డీఏ కూడా నుండి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు గంటా నూకరాజు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లంతా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా నిలవాలని కోరారు రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్డీఏ కూటమి ను మరింత బలపరచవలసిన ఆవశ్యకత రాష్ట్రంలో ప్రతి యువకుడికి ఉందని విద్యావేత్తలు మేధావులు యువకులు చంద్రబాబుకి అండగా ఉండాలని కోరారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న ఈశ్వరుడు టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్, మెరపాల నరసయ్య బొమ్మిడి సత్తిబాబు రాజాల చిట్టిబాబు పసుపులేటి చక్రి పలివెల సతీష్ బండారు సురేష్ కడుపుగట్ల కృష్ణ డాక్టర్ లక్ష్మీనారాయణ బద్ది రామకృష్ణ యర్రా బత్తుల గోవింద నాయుడు కర్రీ శివ గణేష్ మద్దు వీరబాబు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం అభివృద్ధి కి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. మంత్రి నిమ్మల.



**పోడూరు,ఫిబ్రవరి21,ప్రజాజ్యోతి న్యూస్.** రాష్ట్రంలోని కూటమీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి అధికప్రాధాన్యతనిస్తున్నామని ఒక్క రోజులోనే జిన్నూరు గ్రామంలో రూ 2.85 కోట్ల అభివృద్ధి పనులు మొదలయ్యాయని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో రూ 1.26 కోట్లతో చేపట్టిన నరసాపురం ప్రధాన కాలువపై వంతెన అప్రోచ్ పనులు, రూ 1.56 కోట్లతో రక్షిత మంచినీటి పథకం పనులను మంత్రి రామానాయుడు శుక్రవారం పరిశీలించారు. ఆయా పనులు ఏ విధంగా చెయ్యాలో సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. నరసాపురం కాలువపై వంతెన అప్రోచ్ పనులు గత ఐదేళ్లుగా ముందు కదల్లేదని కనీసం రూపాయి పని, అరబస్త సిమెంట్ పని నోచుకోలేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో నిధులు మంజూరైన పనులు చేపట్టకపోవడంతో వెనక్కి వెళ్లిపోయాయన్నారు. ఇదే గ్రామంలో మంచినీటి పథకం పనులు పరిస్థితి ఇంతేనన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నియోజకవర్గ మొత్తం మీద రూ 69 కోట్లు తాగునీటి సరఫరా పథకం పనులకు మంజూరైన గత వైసిపి ప్రభుత్వం లో నోచుకోలేదన్నారు. ఈ గ్రామమే కాదు . రాష్ట్రమంతా అభివృద్ధి నిలిచిపోయి జరిగిన పనులు సైతం విధ్వంసానికి గురయ్యాయని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ నారాయణ రావు గారు ఏఈ శ్రీనివాసరావు ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ శ్రీనివాసరావు, కూటమి నాయకులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, దాసరి రత్నరాజు, దేవల్ల ప్రసాద్, గిరికి గోపాలకృష్ణ, జడ్డు సూర్యారావు, కాశీ రాజు, వల్లూరి ధనుంజయ్, ఎలకల శ్రీను, చొప్పల శ్రీను, గూడూరి తారక్, గుడాల శివప్రసాద్, మామిడిశెట్టి పెద్దిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగితే గాని బుద్ధి రాదా ...

.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కౌముది గ్లోబల్ స్కూల్..

.పరిమితకు మించి విద్యార్థుల్ని బస్సులో తరలింపు...

. చోద్యం చూస్తున్న అధికారులు..

**విజయనగరం జిల్లా, శృంగవరపుకోట మండలం, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట పట్టణం లో కౌముది గ్లోబల్ ప్రైవేట్ పాఠశాల స్కూలు బస్సులో ప్రయాణం చేస్తున్న విద్యార్థిని విద్యార్థులకు బస్సులో సరైన కూర్చునే స్థలం లేక నిలబడి వారి వారి ఇండ్లకు చేరే పరిస్థితి తలెత్తుతుంది. స్కూల్ బస్సులో ప్రయాణించడానికి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు పాఠశాల విద్యార్థులు బస్సులో స్థలం కల్పించే బాధ్యత మరిచిపోయి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుకుంటున్నారు. పరిమితికి మించి బస్సులో ప్రయాణం చేయిస్తున్న సరే ఇటు విద్యాశాఖ అధికారులుకు గానీ అటు రవాణా శాఖ అధికారులకు గానీ కనువిప్పు కలగడం లేదు అని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో జరిగిన అనేక యాక్సిడెంట్లను దృష్టిలో పెట్టుకొని రవాణా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు స్కూల్ బస్సులను పర్యవేక్షిస్తూ పరమతికి మించి విద్యార్థులను బస్సులో తరలిస్తున్న స్కూళ్లకు నోటీసులు జారీ చేసి బస్సు పర్మిషన్ లను రద్దు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.







## ప్రాథమిక చికిత్సపై ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం

– రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కాళ్ళకూరి శాంతారాం,ఎం.ఈ. ఓ 2 పట్నాన రాజారావు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రాథమిక చికిత్స పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని పొందూరు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కాళ్ళకూరి శాంతారాం,మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక యర్రా వారి కళ్యాణ మండపంలో శ్రీకాకుళం ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ , పొందూరు సచివాలయం 1 మహిళా పోలీస్ మడ్డి లావణ్య ఆధ్వర్యంలో శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీ వారిచే ప్రభుత్వ ఉన్న పాఠశాల ఎన్.సి.సి విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాళ్ళకూరి శాంతారాం, పట్నాన రాజారావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఫస్ట్ ఎయిడ్ అనేది అత్యవసర సమయాల్లో చాలా ముఖ్యమన్నారు. ప్రాథమిక చికిత్స పై అవగాహన కలిగి ఉండటం వలన ఇతరులకు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు వారి ప్రాణాలను కాపాడేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం బ్రాంచ్ నుండి ట్రైనర్లు రమణ ,సత్యన్నారాయణ , పవన్ , సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## డివిజన్లో రైల్వే సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలి



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ పట్టణంలోనే రైల్వే డివిజన్ కార్యాలయంలో శుక్రవారం గుంతకల్ రైల్వే డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తతో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మరియు గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంలు మర్యాదపూర్వకంగా కలసి డివిజన్ మరియు గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి రైల్వే సమస్యలను, డివిజన్లో ముఖ్యమైన స్టేషన్లో నిలపవలసిన ట్రైన్లను, కొనసాగించవలసిన ట్రైన్లను గతంలో ఇచ్చినటువంటి ఉత్తరాలపై ఎంతవరకు అనుమతులు వచ్చాయని, అవసరమైనటువంటి చోట రైల్వే అండర్ పాస్ నిర్మించాలని, రైల్వే ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికలు సమర్పించాలని అనంతపురం ఎంపీ డిఆర్ఎంకి సూచించారు. డివిజన్లో రైల్వే సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీ మరియు ఎమ్మెల్యే తెలియజేశారు.

గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో రోజురోజుకు పట్టణం విస్తరించిందని, దానికి అనుగుణంగా అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించాలని, జాతీయ రహదాలకు భవిష్యత్తు అనుగుణంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, దానికి అనుగుణంగా రైతుల వద్ద నుండి కావలసిన భూమిని రెవెన్యూ అధికారులతో మాట్లాడి, రైతులకు రావలసినటువంటి డబ్బును త్వరగా ఇప్పించాలని ఎంపీ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి, రైల్వే బోర్డు మెంబర్ ముత్యాల శివప్రసాద్, ముష్టు భాస్కర్ మున్సిపల్ కమిషనర్, నదీ మహమ్మద్ టిపిఓ, సత్తార్ రైల్వే అధికారులు మరియు సిబ్బంది స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలలో నాణ్యత పెరగాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి..

బాపట్ల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థాయిలో ఉంచాలి..

అధికారులకు దిశ నిర్దేశం చేసిన కలెక్టర్..



**బాపట్ల, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రభుత్వ సేవల్లో నాణ్యత, ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వ సేవల్లో ప్రజాభిప్రాయంపై వివిధ శాఖల జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలన్నింటిలో బాపట్ల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. పారదర్శక పాలన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఐ వి ఆర్ ఎస్, వాట్సాప్, క్యూఆర్ కోడ్ విధానంలో ఆర్ టి జి ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సంతృప్తి స్థాయి నమోదు ఆధారంగా జిల్లాకు, అలాగే ఆయా ప్రభుత్వ శాఖలకు గ్రేడ్ లు ప్రకటిస్తుందన్నారు. క్రమశిక్షణ, వినయంతో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించాల్సి ఉందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో గ్రేడ్ విధానానికి తగినట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉందని అన్నారు.పింఛన్ పంపిణీ, అన్న క్యాంటీన్ లు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు, మహిళల సంరక్షణపై ప్రజాభిప్రాయ సేకరణ మొదలుకానుందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పోలీసుల సేవలు, రెవిన్యూ, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్, వైద్య సేవలు, పురపాలక సేవలలో పన్నులు, ఇసుక విక్రయాలు, నిత్యవసర సరుకుల పంపిణీ, దీపం-2 పథకం అమలు తీరు తదితరమైన సేవలపై ప్రజాభిప్రాయ సేకరణకు ఐ వి ఆర్ ఎస్, వాట్సాప్, క్యూఆర్ కోడ్ విధానం అమలవుతుందన్నారు. ప్రభుత్వ సేవలు పొందేవారు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ నుంచి ఫిర్యాదులు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ సూచికలను పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వైద్య సేవల్లో బాపట్ల జిల్లా 13వ ర్యాంకులో ఉండగా అన్నా క్యాంటీన్ నిర్వహణలో 13వ ర్యాంక్, దీపం-2 లో మూడో ర్యాంక్, చెత్త సంపద కేంద్రాల నిర్వహణలో 15వ ర్యాంక్ లో ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున అధికారులు శ్రద్ధతో పనిచేయాలని దిశ నిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల ఆశ చూపి మోసం చేస్తున్న ముఠా గుట్టురట్టు..

పాన్ ఇండియా సైబర్ నేరగాళ్లు ముగ్గురు అరెస్ట్..

ఏపీ తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో నిందితులపై కేసులు..

నిందితుల వద్ద నుంచి లక్ష 90 వేలు స్వాధీనం.



**బాపట్ల, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) :** ప్రభుత్వ పథకాలను ఆశ చూపించి ప్రజలను మోసం చేస్తున్న పాన్ ఇండియా సైబర్ నేరగాళ్ళను బాపట్ల జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురు సభ్యులు కలిగిన ఈ ముఠా ఏపీ తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, జార?ండ్ రాష్ట్రాల్లో పలువురుని మోసం చేసి 66 లక్షల రూపాయలు దోపిడీ చేసినట్లు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సైబర్ నేరస్థులు వాట్సాప్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను తమ ప్రొఫైల్ పిక్చర్,డీపీగా ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు.చీరాల 2 వ పట్టణ పోలీస్ స్టేషన్లో రాష్ట్ర ఆరోగ్య శాఖ జనని సురక్ష యోజన పథకం పేరుతొ 1.64 లక్షల సైబర్ నేరం కేసు వీరిపై నమోదైనట్లు తెలిపారు. ఈ పాన్ ఇండియా సైబర్ నేరగాళ్ల బాధితులకు 5 ఫోన్ నంబర్ల నుంచి కాల్స్ వస్తున్నట్లుగా గుర్తించామన్నారు. సమన్వయ పోర్టల్ (జిఎం వైఎస్ )లో శోధించగా అనుమానితులపై 36 ఫిర్యాదులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ మోసగాళ్లు మొత్తం 16,02,403 మోసం చేసినట్లు గుర్తించామన్నారు. నిందితులు కాల్ సెంటర్ ఆపరేషన్‌ను ఏర్పాటు చేసి ఢిల్లీలో వారి సైబర్ క్రైమ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు.లోతైన దర్యాప్తులో నేరస్థులు 96 సిమ్ కార్డులను ఉపయోగించి 132 మందిని మోసం చేసినట్లు చెప్పారు.చీరాల రెండవ టౌన్ కేసులో నిందితుల వద్ద నుంచి 1,90,000 రూపాయల నగదు, 3 సెల్ ఫోన్లు, 15 సిమ్ కార్డులు, 2 ఏటీఎం కార్డులు, 4 బ్యాంక్ పాస్ పుస్తకాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ముఠాపై దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలు నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలతో మొత్తం 213 సైబర్ కేసులు సైబర్ పోర్టల్ లో నమోదైనాయన్నారు. వీరు మొత్తం సుమారు 4 కోట్ల నగదును మోసపూరితంగా దొంగిలించారని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులమని ఫోన్ చేసి లింకులను పంపించిన క్లిక్ చేయవద్దని ఎస్పీ సూచించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930కి కాల్ చేయాలని, బాపట్ల జిల్లా పోలీస్ సాంకేతిక బృందం ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రస్తుత కేసులో ఆచారి రంజిత్ సింగ్, అవులమండ వెంకట నారాయణ లను అరెస్ట్ చెయ్యడం జరిగింది. గత ఏడాది డిసెంబర్ లో చీరాల ఆనంద పేటకు చెందిన వ్యక్తికి సైబర్ మోసగాళ్ళు కాల్ చేసి ఆరోగ్య శాఖ ప్రతినిధిగా చెప్పి పాలిచ్చే తల్లుల కోసం ముఖ్యమంత్రి జనని సురక్ష పథకం కింద 70 లక్షలు కేటాయించినట్లు సైబర్ నేరగాళ్లు నమ్మించారు. దీంతో ఫిర్యాది ఫోన్పే ద్వారా 1,64,724 నగదును బదిలీ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా చీరాల 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసును సవాలుగా తీసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, బాపట్ల ఐటి కోర్ ఎస్.ఐ షేక్.నాయుబ్ రసూల్ ఆధ్వర్యంలోని టెక్నికల్ బృందం ఇచ్చిన సమాచారం మేరకు చీరాల 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.నాగభూషణం నేతృత్వంలో ఒక బృందాన్ని ఢిల్లీకి పంపారు. సంకేతి పరిజ్ఞానాన్ని వినియోగించుకొని డిల్లీకి చెందిన జతిన్ అనేసాహిల్ ను అదుపులోకి తీసుకొని అతడి వద్ద సీజ్ చేసిన భౌతిక ఆధారాలను వినియోగించుకొని ప్రస్తుతం నంద్యాల జిల్లాలో నివాసం వుంటున్న నేపాల్ దేశానికి చెందిన ఆచారి రంజిత్ సింగ్, ప్రకాశం జిల్లాకు చెందిన ఆవులమండ వెంకట నారాయణ లను అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తులో విశేష ప్రతిభను ప్రదర్శించిన చీరాల 2 టౌన్ సిఐ బి. నాగభూషణం, ఆర్.ఐ టి. శ్రీకాంత్, ఐ.టి కోర్ టెక్నికల్ టీం ఎస్.ఐ షేక్. నయాబ్ రసూల్, చీరాల 2 టౌన్ ఎస్.ఐ నాగశ్రీను, ఐ.టి కోర్ టెక్నికల్ టీం కానిస్టేబుళ్లు డి. సురేష్, కె. రాము, మహిళా కానిస్టేబుళ్లు ఐ. కీర్తి, డి. తబితలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు.

# భూముల రి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలు..

మోటుపల్లి లో భూముల రి సర్వే పనులు పరిశీలించిన కలెక్టర్..



బాపట్ల, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన భూముల రీసర్వే వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే చేపట్టిన గ్రామాల్లో సర్వే పనులు రైతుల సహకారంతో పూర్తి చేయాలని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయబడిన గ్రామాల్లో సర్వే బృందాలు ఏర్పాటు చేసుకొని సర్వే పనులు చేపట్టాలని ఆయన సూచించారు. చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో 3వేల960 ఎకరాల భూములు ఉన్నాయని వీటన్నిటినీ రీ సర్వే చేపట్టడం జరుగు తుందన్నారు. మోటుపల్లి గ్రామానికి చెందిన పల్లపోలు శ్రీనివాసరావు అనే రైతు భూమిలో చేపట్టిన రీసర్వే పనులను పరిశీలించారు. రీ సర్వే పనులు ఎలా జరుగుతున్నాయనే విషయాలను స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోటుపల్లి గ్రామంలోని ప్రసిద్ధ చారిత్మాత్మక వీరభద్ర స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. చినగంజాం గ్రామంలోని సాల్ట్ భూములను కలెక్టర్ పరిశీలించారు. చిన్నగంజాం లో సాల్ట్ భూముల్లో పనిచేసే రైతు కూలీలతో ఉప్పు తయారీ గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చినగంజాం ఉప్పు భూముల్లో పనిచేసే మహిళ కూలీ వెల్ల రాణి తాను కూలి పని చేసుకుంటూ గృహన్ని నిర్మించుకున్నానని ఇంటి కోసం అప్పు తెచ్చినదానికి 3రూపాయల వంతున వడ్డీ కడుతున్నానని తనకు సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం నుండి శ్రీనిధి లేదా ముద్ర లోన్ ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ చిన్నగంజాం లోని రామకోటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని..



**చెరుకుపల్లి (ప్రజా జ్యోతి)** రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో ఎం ఆర్ కే మూర్తి ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్కె మూర్తి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రం అభివృద్ధి చెందక ఎంతో వెనకబడిపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక అభివృద్ధి మరల ఊపందుకుందని అన్నారు. రాష్ట్రంలో రాజధాని అభివృద్ధి జరగాలన్న, సాగినీటి ప్రాజెక్టులు పూర్తి కావాలన్న, గ్రామాలు అభివృద్ధి చెందుతూ ప్రజల జీవనస్థితిగతులు ఉన్నత స్థితికి చేరుకోవాలంటే కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అటువంటి కూటమి ప్రభుత్వానికి మరింత మద్దతుగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్క పట్టభద్రునిపై ఉందని ఎం ఆర్ కే అన్నారు. ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్క పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి శ్రేణిలతో కలిసి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంఘ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, నాగుల పున్నారావు, రాజేష్, లీలా కృష్ణ, విశ్వంశెట్టి శ్రీను, ఆంజనేయులు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లంకమలలో భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్





**బద్వేల్. పిబ్రవరి 21(ప్రజాజ్యోతి న్యూస్ )** బద్వేల్ మండలం లంకమల అటవీ ప్రాంతంలో వెలసిన లంకమల్లేశ్వర స్వామి సన్నిధి లో జరగబోవు శివరాత్రి ఉత్సవాల భద్రత ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించార ఈ సందర్భంగా మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శివ రాత్రి ఉత్సవాలలో భాగంగా వచ్చి పోయే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకూడదని ఆయన అన్నారు క్యూలైన్ల దగ్గర పార్కింగ్ దగ్గర సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు వచ్చి పోయే వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీసు సిబ్బందికిఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నాగభూషణ్ .రూరల్ ఎస్సై శ్రీకాంత్ .ఆలయ చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి. బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్. టిడిపి నాయకులు బిజీ వేముల రామచంద్రారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## కాకినాడ జిల్లా లో నేరాలు అదుపుకు డ్రోన్స్ తో చెక్..

కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్..

శివారు ప్రాంతాల్లో డ్రోన్లతో పరిశీలన..



**కాకినాడ, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కాకినాడ పట్టణ, నగర శివార్లలోని సునిశిత ప్రాంతాలపై డ్రోన్స్ సాయంతో జిల్లా పోలీసులు నిఘా ఏర్పాటు చేస్తున్నారు కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో నేరాల నియంత్రణకు సాంకేతికతను వినియోగించి పోలీసులు సత్ఫలితాలను సాధిస్తున్నారు. నేరాల నియంత్రించుటకు, రాత్రి పెట్రోలింగ్ కు, రాత్రి బీట్స్ కు డ్రోన్స్ ను వినియోగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం కాకినాడ 1వ పట్టణ ప్రాంతంలోనిఅన్నమ్మ ఘాటి, ఎం ఎస్ ఎన్ చారిటీస్, గోళీలపేట మరియు కాకినాడ పోర్టు పరిసర ప్రాంతాల్లో డ్రోన్స్ ద్వారా నిఘా పెట్టినట్లు, 5 మంది బహిరంగంగా మద్యం త్రాగుతూ పట్టుబడినట్లు చెప్పారు.

# 30 లక్షల విలువైన గంజాయి స్వాధీనం : 8 మంది అరెస్ట్..

**పాయకరావుపేట, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పాయకరావుపేట పోలీసులు సుమారు 30 లక్షల రూపాయలు విలువ చేసే 600 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని 8 మంది నిందితులు అరెస్ట్ చేసినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు తెలిపారు. కేసు వివరాలు శుక్రవారం రాత్రి ఎస్పి, డి.ఎస్.పి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా స్విఫ్ట్ డిజైర్ కారు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ నుంచి తమిళనాడుకి గంజాయి తరలిస్తు న్న ముఠాను పాయకరావుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డిఎస్పీ పోతురెడ్డి శ్రీనివాసరావు పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. పాయకరావుపేట పోలీస్టేషన్ పరిధి గోపాలపట్నం సమీపంలోని సూదికొండ అటవీ ప్రాంతంలో గంజాయి నిల్వ చేసి ఉందన్న సమాచారంతో పాయకరావుపేట పోలీసులు దాడి చేసి 5గురు నిందితులను అదుపు లోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 600 కేజీల గంజాయితోపాటు స్విఫ్ట్ డిజైర్ కారు, 2 మోటార్ సైకిళ్ళు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా వారు తెలిపిన సమాచారంతో పాయకరావుపేట సమీపంలోని పి.ఎల్.పురం జంక్షన్ వద్ద ఉన్న హెూటల్లో మరో ముగ్గురు నిందితులను అదుపు లోనికి తీసుకుని స్టేషన్ కు తరలించారు. వీరిలో ప్రధాన నిందితుడు పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామానికి చెందిన పాత నేరస్తునిగా



పోలీసులు నిర్ధారించారు. ఇతనిపై గతంలో 6 గంజాయి కేసులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో 8 మందినిందితులను అరెస్ట్ చేశామని, పరారీలో వున్న మరో ఇద్దరి నిందితులు, గంజాయి తరలించిన బొలెరో వాహనం కోసం పోలీసులు గాలిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. స్వాధీనం చేసుకున్న 600 కేజిల గంజాయి విలువ మార్కెట్లో సుమారు 30 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. కేసు చేదించడంలో కీలకపాత్ర పోషించిన నర్సీపట్నం డిఎస్పీ శ్రీనివాసరావు, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ అప్పన్న, ఎస్సై పురుషోత్తంతో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# మాదకద్రవ్య నియంత్రణపై నైపుణ్య పెంపుకు వర్క్‌షాప్..

**అనకాపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మాదకద్రవ్యాల నియంత్రణ చట్టాలు, గంజాయి అక్రమ రవాణా అరికట్టడంలో నైపుణ్య పెంపుకు పోలీస్ అధికారులకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వర్క్ షాపు నిర్వహించారు. గుండాల జీవీఎంసీ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన వర్క్ షాప్ లో గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర మాదక ద్రవ్యాల కేసులలో శిక్షలు శాతం పెరిగేలా దర్యాప్తు చేయాలి అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్సై నుండి పైస్థాయి పోలీసు అధికారులకు గంజాయి అక్రమ రవాణా, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ చట్టాలు మరియు దర్యాప్తు విధానాలపై నైపుణ్యాలను పెంపొందించేందుకు, విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ ఆదేశాల మేరకు ఒక రోజు ప్రత్యేక వర్క్‌షాప్ ను ఎస్పీ నిర్వహించారు. వర్క్‌షాప్‌లో కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ అధికారి ఏ.రంగధామ్ మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, దర్యాప్తు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులకు అవగాహన కల్పించారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎన్.డి.పి.ఎస్ కేసులకు సంబంధించి రంగధామ్ విలువైన సూచనలు సలహాలు ఇచ్చారని అన్నారు. వర్క్‌షాప్‌లో గంజాయి కేసుల దర్యాప్తులో తీసుకోవలసిన మెలకువలు, జాగ్రత్తలను వివరించారని వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మరియు అనకాపల్లి జిల్లా,రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా కు ప్రధాన మార్గాలుగా ఉన్నాయన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గంజాయి కేసులు నమోదు చేసి, దర్యాప్తు జరుగుతోంది. గత రెండు సంవత్సరాల్లో గంజాయి కేసుల దర్యాప్తులో అధికారులు




మంచి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. అయితే, కేసు న్యాయస్థానంలో విచారణకు వెళ్లినప్పుడు 100 శాతం శిక్షలు పడటం లేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం నుండి ఛార్జ్‌షీట్ వేయడం వరకు అన్ని ప్రొసీజర్‌లను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఏ ఒక్క ప్రొసీజర్‌ను పాటించకపోయినా, కేసు పోతుందని తెలిపారు.గంజాయి సీజ్ చేసినప్పుడు, గెజిటెడ్ అధికారి ఆధ్వర్యంలో, మధ్యవర్తుల సమక్షంలో చేయాలని సూచించారు. 161 స్టేట్మెంట్లు రికార్డ్ చేసిన తర్వాత, వాటిని మధ్యవర్తులకు చదివి వినిపించాలన్నారు. గంజాయి సాంప్లింగ్ ప్రొసీజర్‌ను న్యాయమూర్తి సమక్షంలో చేయించాలన్నారు. తద్వారా నిందితులకు కోర్టు లో శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల కేసులలో దర్యాప్తు పద్ధతులను మెరుగుపరుచుకోవాలన్నారు. సీనియర్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమన్వయంతో శిక్షలు శాతం పెరిగేలా ఈ శిక్షణలో తెలుసుకున్న సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్.బి డీఎస్పీబి.అప్పారావు, ఇన్స్పెక్టర్లుడి.సి.ఆర్.బి ఎస్.లక్ష్మణమూర్తి, ఎస్.బి ఎస్.బాల సూర్యారావు, టాస్క్ ఫోర్స్ జి.ప్రేమ్ కుమార్, ఎన్.డి.పి.ఎస్ సెల్ గఫూర్, ఉమ్మడి జిల్లాల నుండి సీఐలు, ఎస్సైలు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు..

జేసీ చిన్న రాయుడు..

బ్లాక్ స్పాట్లలో లైటింగ్, సైన్ బోర్డ్, బ్లింకర్స్ ఏర్పాటుకు చర్యలు..

ప్రతి ఒక్కరూ స్వీయ రక్షణ కోసం హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి..

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ,వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, అవగాహన తో పాటు నియమాలు పాటించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం కు జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. ప్రజలు నియమ నిబంధనలు పాటించేలా స్వీయ రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో 27 జాతీయ, 6 రాష్ట్ర, 2 ఇతర రహదారులలో 35 బ్లాక్ స్పాట్స్ లో గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడానికి కావలసిన జాగ్రత్తలు పాటించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్, సైన్ బోర్డ్, బ్లింకర్స్ సిగ్నల్ , జీబ్రా లైన్స్ , స్పీడ్ బ్రేకర్ లాంటివి ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగే చోట ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలపాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారుల్లో కొన్నిప్రదేశాల్లో ప్లాంటేషన్, లైటింగ్ చేపట్టాలన్నారు.

మోటార్ వాహనాల చట్టం పరిధిలో 2023 ఏడాది లో 11,849 కేసులు నమోదు చేసి, 10,32,72,000 రూపాయి లు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. 2024 లో 4,204 కేసులు నమోదు చేసి 8,82,41,000 రూపాయి లు జరిమానా విధించామన్నారు. కోర్ట్స్ ఆధ్వర్యంలో 2023 లో 45 కేసులకు 67,500 , 2024 లో 15 కేసులకు 20 వేల అపరాధ రుసుం వేసినట్లు చెప్పారు. ఎన్జీవోలు రాబోయే




రోజుల్లో ఇంకా ప్రత్యేకంగా రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలతో పాటు రోడ్డు భద్రతపై స్లోగన్స్ ప్రదర్శించాలన్నారు. రాజమహేంద్రవరం నగరంలో సీసీ కెమెరాల నిర్వహణ, దాని ఫీడ్ పోలీస్, జిల్లా కంట్రోల్ రూమ్ లోకి రావాలన్నారు.

ప్రమాదం జరిగిన తొలి గంట గోల్డెన్ అవర్ జేసీ చిన్న రాముడు అన్నారు. ప్రమాదం జరిగిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తే విలువైన ప్రాణాలు దక్కుతాయని తెలిపారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ (ఎమర్జెన్సీ ) నెంబర్ 1033 పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో పలుచోట్ల నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను నివారించాలని, నగరంలోని పోలీస్ పెట్రోల్ బంకు వద్ద ఇతర రద్దీ ప్రదేశాలలో వాహనదారులు సౌండ్ పొల్యూషన్ చేయకుండా ఉండేందుకు, అవగాహన కల్పించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమైన కూడళ్ల ప్రాంతాల్లో పార్కింగ్ ప్రాంతాలను లైట్లు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

చిన్న పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, అలాంటి సందర్భాల్లో తల్లితండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 2024 లో మోటారు వాహనాల డ్రైవింగ్ ఉల్లంఘన కు సంబంధించి 84,557 కేసులు నమోదు చేసి 3,30,03,334 పెనాల్టీ వేసినట్లు వ జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తెలిపారు. హెల్మెట్ ధరణ కోసం ఎన్ని సార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా ఇంకా ప్రజల్లో చైతన్యం రావడం లేదన్నారు. 2025 జనవరి ఒక్క నెలలో 10,122 కేసులు నమోదు చేసి 41,46,041 రూపాయి లు వసూలు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం తో సమన్వయం చేసుకుంటూ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుప్రీం కోర్టు, హై కోర్టు ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి నట్లు తెలిపారు.

## జిల్లాలో అభయ రక్షక దళం ముమ్మర గస్తీ..



ఏలూరు, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏలూరు జిల్లా లో అభయ రక్షక దళం ముమ్మర గస్తీ నిర్వహిస్తోంది.ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు మహిళా ఎస్సై కాంతిప్రియ,మరియు సిబ్బందితో మహిళలు, బాలికలు, వృద్ధుల రక్షణ కోసం అభయ రక్షక దళం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.అభయ రక్షక దళ సభ్యులు గస్తీ నిర్వహిస్తూ, సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు, ఇతర భద్రతా సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.అభయ వాహనం ద్వారా సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలు, మహిళా భద్రత, ఆత్మరక్షణ పద్ధతులపై దృశ్యరూపక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సమాజంలో మహిళలపై నేరాలు తగ్గించడం, భద్రతా, చైతన్యం పెంపొందించడం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావు, మహిళా ఎస్సై కాంతిప్రియ తెలిపారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు112 (అత్యవసర పరిస్థితుల్లో) 1930 (సైబర్ నేరాలు) 1098 (బాల్య వివాహాలు) ఏలూరు జిల్లా వాట్సాప్ నెంబర్ 9550351100 (అసాంఘిక కార్యకలాపాలు) నిర్మూలన కోసం అత్యవసర సమయాలలో బాలికలు మహిళలు వృద్ధులు సంరక్షణ కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవగాహన కార్యక్రమాన్ని కొత్తూరు హనుమాన్ నగర్ లో ఉన్న జడ్పీ హైస్కూల్లో అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో అభయ పెట్రోలింగ్ మరియు స్కూలు,బిసి వెల్ఫేర్ హాస్టల్లో,ఓపెనింగ్ ఏరియాస్ లో రక్షక దళం, మహిళల సంరక్షణ కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## కన్నబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన మురళీరాజు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 21:- (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఇటీవల వైఎస్ఆర్ సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ గా నియమితులైన మాజీ మంత్రివర్యులు మరియు కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు పోకనాటి వెంకటేశ్వరరావు జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## రామిశెట్టి కృష్ణ ను పలకరించిన మురళీరాజు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 21:- (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రతిపాడు నియోజకవర్గం శరభవరం గ్రామానికి చెందిన రామిశెట్టి ఐ రాజు కుమారుడు కృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడి మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు వారిని హాస్పిటల్ కు వెళ్లి వారిని పలకరించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు పోకనాటి వెంకటేశ్వరరావు జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టిన తనిఖీ.. కమిషనర్ రఘునాథరెడ్డి..



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 21:- (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో శుక్రవారం తెల్లవారుజాము నుండి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు మొదటగా పటేల్ నగర్ మొదట లైను వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టీనీ తనిఖీ చేసారు పారిశుద్ధ్య కార్మికులతో నేరుగ మాట్లాడుతూ గృహ యజమానుల వద్ద నుండి సేకరించే చెత్తను తడి చెత్త,పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తర్వాత మాత్రమే తీసుకోవాలని చెప్పారు రోడ్లను ప్రతిరోజు శుభ్రపరచాలని సూచించారు దోమలు వృద్ధి చెందకుండా డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టాలని తెలిపారు అలాగే నీటి సరఫరా విషయమై పటేల్ నగర్ ప్రజలను నేరుగ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం తూఫాన్ నగర్ కల్యాణ మండపం రహదారి ప్రాంతాల వద్ద చెత్త లోడింగ్ పాయింట్లను పరిశీలించి బ్లాక్ స్పాట్స్ లేకుండా చూడాలని చెప్పారు అనంతరం నరాలశెట్టి వారి పాలెం కోర్ట్ రోడ్డు పరిసర ప్రాంతాలా వద్ద పారిశుధ్యాన్ని పరిశీలించారు ఎక్కడ పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహించవద్దని సిబ్బంది సిబ్బందికి సూచించారు.నీటి సరఫరా విషయమై ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి మాణిక్యమ్మ నగర్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.అసిస్టెంట్ ఇంజనీర్లతో మాట్లాడుతూ దిగువ ప్రాంతాలకు ప్రతిరోజు టాంకర్ల ద్వారా నీటి సరఫరా తప్పక చేయాలని ఆదేశించారు అనంతరం సూర్యలంక రోడ్ లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. క్యాంటీన్ సిబ్బందితో పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉంచాలి అని స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని కమిషనర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్ శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్.కరుణా పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శివరాత్ర ఉత్సవాలు పటిష్టంగా నిర్వహించాలి..





జిల్లా కలెక్టర్ ప్రశాంతి..

మహాశివరాత్రి ఉత్సవ వేడుకల నిర్వహణ పై సమీక్ష

అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..

ప్రతి ఘాట్ లో అవసరమైన బొట్స్ తో పాటు గజతగాళ్ళను , భద్రత ను ఏర్పాటు చెయ్యాలి..

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** భక్తులకు అత్యంత భక్తి ప్రాధాన్యమైన మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. అధికారులు సమన్వయం చేసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26వ తేదీ జిల్లాలోని అన్ని ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, డిఆర్ఓ టి. సీతారామమూర్తి, దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ , మత్స్య అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ముందస్తు ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా నగరంలో, జిల్లాలో వివిధ ప్రాంతాలలో వున్న శైవక్షేత్రాల్లో వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు హాజరవుతారన్నారు. వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా సీతానగరం మండలం వంగళపూడి నుంచి పట్టిసీమ వీరభద్ర స్వామి దేవస్థానం, కొవ్వూరు గోష్పాద ఘాట్, రాజమహేంద్రవరం నగరంలో పుష్కర ఘాట్, మార్కండేయ స్వామి దేవస్థానం ఘాట్, కోటిలింగాల ఘాట్కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చెయ్యాలన్నారు. పట్టిసీమలో తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి వచ్చే భక్తులకు పుణ్య స్నానాలు, దర్శన సమాచారాన్ని అందించే విధంగా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చెయ్యాలన్నారు. అదే విధంగా జిల్లాలోని అన్ని శైవక్షేత్రాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి ఘాట్ లో అవసరమైన బొట్స్ తో పాటు గజతగాళ్ళను , పోలీసు సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలన్నారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రాల్లోని శివాలయాలు వద్ద ప్రాంతాల్లో శానిటేషన్ పనులు సంబంధిత అధికారులతో సమన్వయమై మునిసిపల్, పంచాయతీ లు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లు ఆర్డబ్ల్యూఎస్ , మెడికల్ అధికారులతో కలిసి త్రాగునీటి సౌకర్యాన్ని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైతే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందో ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే క్షేత్రాల్లో ఎక్కడా కూడా మద్యం అమ్మకాలు, సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సయిజ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అలాగే అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ కు, అందుబాటులో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రతి చోటా మహిళలకు ఇబ్బంది లేకుండా పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు రద్దీగా వున్న ప్రతి ప్రదేశంలో మైక్ సిస్టమ్, బారికేడ్స్, సిసి కెమెరాలు, స్నానాలు తరువాత డ్రెస్ చేంజింగ్ గదులను ఏర్పాటు చెయ్యాలన్నారు.

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, రెస్క్యూ టీమ్, ఫైర్ ఇంజన్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి.సీతారామ మూర్తి, అడిషనల్ ఎస్పి ఎల్. అర్జున్, ఆర్ డి ఓ లు కృష్ణ నాయక్, రాణి సుస్మిత, డి. ఎం హెచ్ ఓ డా. కె. వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతి అధికారి శాంతామణి, జిల్లా రవాణా అధికారి సురేష్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ కె.నాగేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం. మార్టిన్ లూథర్ కింగ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ కె.తిలక్ కుమార్,అదనపు కమిషనర్ పివి రామలింగేశ్వర్, ఆర్ఎంసి ఎస్.ఈ.జి. పాండురంగారావు, డి ఎస్ పి బి రమణ కృష్ణ, కే.మహేష్ బాబు, ఎస్. భవ్య కిషోర్, డి.దేవకుమార్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విశేష అలంకరణలో శ్రీ నూకాలమ్మ దర్శనం..

శుక్రవారం సందర్భంగా ఆలయానికి పోటెత్తిన భక్తులు..

అమ్మ వారి రజిత వస్త్రానికి వెండి సమర్పించిన భక్తులు..

అమ్మవారి ఆలయంలో విశేష పూజలు..

26న శివరాత్రికి దేవాలయంలో ఏకవార రుద్రాభిషేకం..

దేవస్థానం చైర్మన్ రాజాన వెల్లడి..



**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణానికి ఉత్తరాన భక్తుల కోరికలుతీర్చి , భక్తుల పాలిటి కొంగుబంగారమై పట్టణ ఇలవేల్పు దేవతగా వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ వారు మాఘమాసం,శుక్రవారం సందర్భంగా విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కళ్యాణకళా వేదిక వద్ద ఉత్సవమూర్తికి పంచామృతాలు, పుణ్య నదీజలాలు, మరియు వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. మూల విరాట్ కు ఏకాదశ హారతి పూజలు, వేదదర్బారు సేవ, చతుర్వేద స్వస్తి , నీరాజన మహామంత్ర పుష్పం మరియు సాయం సంధ్యా హారతి పూజలు అర్చక స్వాములు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) మాట్లాడుతూ, కోమలగిరి రామానంద్ విజయలక్ష్మి దంపతులు(హైద్రాబాద్)5తులాల వెండిని మరియు రుద్రుల లక్ష్మీ సూర్యకుమారి కుమారులు సోమేశ్వరరావు హనుమాన్ ప్రసాద్ కుటుంబ సభ్యులు 5తులాల వెండిని అమ్మ వారి వెండి చీర నిమిత్తం అందజేసారని తెలిపారు. ప్రతీ శుక్రవారం అమ్మ వారికి నిర్వహిస్తున్న, పంచామృత అభిషేకాలు మరియు పంచ హారతులు, నాగ హారతి, సింహ, కుంభ నక్షత్ర హారతులు దాతల సహకారంతో భక్తులకు ఉచితంగా అంద జేస్తున్నామని అన్నారు. అమ్మ వారి సన్నిధానంలో కొలువై ఉన్న శ్రీ నర్మదా అమృత బాణ లింగేశ్వర స్వామి వారికి 26వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా ఏకవార రుద్రాభిషేకం మరియు విశేష అలంకారంలో అమ్మ వారు దర్శనమిస్తారని భక్తులు అధిక సంఖ్యలో అమ్మ వారి ఆలయానికి వచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మ వారి వెండి చీర తయారీలో భాగస్వాములై,అమ్మ వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని దేవస్థానం చైర్మన్ రాజాన పేర్కొన్నారు. శ్రీ నూకాంబిక ప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు కొరుపూరి రాంబాబు, అమ్మోజి దంపతులు "కట్టు పొంగలి" ప్రసాదాన్ని వితరణ చేశారు.కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మహిళలు , రైతులు, పెద్ద ఎత్తున పాల్గొనగా,ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు మరియు గ్రామ భక్త మహా జనులు ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా అన్ని ఏర్పాట్లు చేసి ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలిపారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు

జిల్లాలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్

**జగిత్యాల :** ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రైవేట్ ఆసుపత్రులు పనిచేయాలని, నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు తప్పవని రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు హెచ్చరించారు.శుక్రవారం ఆయన జిల్లా వైద్యాధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని పలు ఆసుపత్రులను తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా ఆసుపత్రుల స్థాపన చట్టం 2010 ప్రకారం ఆసుపత్రి యొక్క నిర్వహణ, రికార్డులను అనుమతి పత్రాలను పరిశీలించారు. సేవలు ఆసుపత్రిలో ఉండవలసిన కనీస వసతుల,రక్షణ చర్యల గూర్చి తనిఖీ చేశారు.ఆసుపత్రిలో రోగులు వేచి ఉండే స్థలం, ఆసుపత్రి వివిధ సేవలకు, తీసుకుని రుసుముల యొక్క వివరాలు పట్టికను, ఇన్ పేషెంట్, వారికి కల్పించే వసతులు, ఎన్ని పడకల అనుమతి పొందిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫైర్ ఆక్సిడెంట్ సందర్భంగా నివారణకు తీసుకోవాల్సిన రక్షణ చర్యలు పరిశీలించారు. ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థమైన నీరును శుభ్రపరిచే ఎస్.టి .పి. దాని నిర్వహణ పరిశీలించారు. ఆస్పత్రిలోని జీవవైద్యాలను నిర్మూలించేందుకు బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ వివరాలు పరిశీలించారు.వైద్యులు,సిబ్బంది యొక్క అర్హత పత్రాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని ఔషధ దుకాణాలను,అందులో ఉన్న ఔషధాలు, ఎక్స్పైరీ మందులు ఏమైనా ఉన్నవో తనిఖీ చేశారు. లాబ్ లను తనిఖీ చేసి, లాబ్ లో చేసే పరీక్షలు,పరికరాలు,రిపోర్టు, పనిచేసే సిబ్బంది అర్హతలను నిశితంగా పరిశీలించారు.ఎక్స్ రే ప్లాంట్,ఆపరేషన్ థియేటర్స్,ఐ.సి.యూ.ఎన్.ఐ.సి.యూ. ఇతర ప్రత్యేక సేవలు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేయాలన్నారు. నిబంధనలు పాటించని ఆసుపత్రిలపై చర్యలు తప్పమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, రాష్ట్ర బృందంలోని, డి.పి.ఎం.ఓ. శ్రీనివాస్ రెడ్డి, ఎం.పి.హెచ్.ఈ.ఓ.వెంకట రామిరెడ్డి, ఆరోగ్య విద్యా బోధకులు కటకం భూమేశ్వర్, సీనియర్ సహాయకులు కుతుబుద్దీన్ పాల్గొన్నారు.




## మహిళ కాంగ్రెస్ నాయకులను ఘనంగా సన్మానించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల :** కోరుట్ల పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి గా మచ్చ కవిత, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి రెండవసారి ఆయా పదవుల్లో నియామకమైన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు.. పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ రాష్టంలొ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం లోకి రావడంలో మహిళా కాంగ్రెస్ పార్టీ పాత్ర మరువ లేనిదని అన్నారు. అలాగే రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఇచ్చిన హామీలన్నింటిని కూడా ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తున్నదని ఈ విషయాన్ని మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు సన్మాన గ్రహీతలు మచ్చ కవిత,సోగ్రాభి,నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## లిఫ్ట్ పడి ఒకరికి తీవ్ర గాయాలు

**వరంగల్ :** వరంగల్ గ్రాండ్ గాయత్రి హోటల్ యజమానుల నిర్లక్ష్యంతో లిఫ్ట్ వర్కర్ అంజికి తీవ్ర గాయాలయ్యాయి. త కొంతకాలంగా హోటల్లో లిఫ్ట్ పనిచేయకపోవడంతో లిఫ్ట్ రిపేర్ కోసం వర్కర్ అంజి వచ్చాడు. హోటల్ లో లిఫ్ట్ రిపేర్ చేస్తుండగా పైనుండి ఒక్కసారిగా వర్కర్ మీద లిఫ్టడ్ పడింది. అంజికి లిఫ్ట్ వర్కర్ కు తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. సెల్లార్ పార్కింగ్ లో లిఫ్ట్ మూసి వేయడంతో ప్రమాదం జరిగింది.

## పురుడు పోసుకున్నతెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ భవిషత్ కార్యాకరణ కు హడ్ హక్ కమిటీ ఎన్నిక

**హైదరాబాద్ :** తెలంగాణా లో బిసి జర్నలిస్ట్ ల ఐక్యతకు పునాదులు పడ్డాయి . తాజాగా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ పురుడు పోసుకుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లో బిసి జర్నలిస్ట్ ల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా పలు అంశాలపై కూలంకషంగా చర్చించారు. బవిషత్ కార్యాకరణ కు హడ్ హక్ కమిటీ ఎన్నిక జరిగింది.గౌరవ సలహా దారులుగా సినీయర్ జర్నలిస్టులు అంబటి సురేందర్ రాజు, కే వేణుగోపాల్,కైలాష్,కార్యనిర్వాహక అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్,ప్రసిడెంట్ గా నీలం వెంకన్న, వైస్ ప్రసిడెంటగా ఇంద్రశేన్, ప్రధాన కార్యదర్శిగా బద్దోళ శ్రీధర్ యాదవ్, కో ఆర్డినేటర్ఘ దొమ్మాట వెంకన్న, ఆర్గనైగింగ్ కార్యదర్శిగా మహేశని లక్ష్మయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా జర్నలిస్టుల సమస్యల మీద అనేక చర్చలు ప్రస్థావించారు. ముఖ్యంగా మండల్, జిల్లా స్థాయిలో ఫోరం బలోపేతానికి కృషి చేయాలనీ,తీర్మానం చేశారు.

## '2009లో మేం బిక్ష వేస్తే.. కెసిఆర్ ఎంపి అయ్యారు': సిఎం రేవంత్ రెడ్డి

**నారాయణ్‌పేట : :** దేశంలో ఎక్కడ ఏ ప్రాజెక్టు కట్టినా.. మట్టి తీసేది మా పాలమూరు బిడ్డలే అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణ్‌పేట్ జిల్లా అప్పకపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన బిఆర్ఎస్ పార్టీపై విమర్శల వర్షం కురిపించారు. '2009లో మేం బిక్ష వేస్తే.. కెసిఆర్ ఎంపి అయ్యారు' అని రేవంత్ పేర్కొన్నారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కెసిఆర్ ప్రజల సొమ్మును దోచుకున్నారని ఆయన మండిపడ్డారు. పదేండ్ల కెసిఆర్, 11 ఏళ్ల మోడీ పాలనపై చర్చకు తాను వస్తానని.. కెసిఆర్, కిషన్ రెడ్డిలు వస్తారా అని సవాలు విసిరారు.తనపై పగతో పాలుమూరుపై కెసిఆర్ కక్షగట్టారు అని అన్న రేవంత్ పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే చంద్రబాబుతో పంచాయతీ ఉండేది కాదు అని పేర్కొన్నారు. జగన్‌ను పిలిపించి రాయలసీయ ఎత్తిపోతలకు పథకం రచించింది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. దీంతో పాలమూరుకు పారాల్సిన నీళ్లను రాయలసీయకు తరలించారు అని మండిపడ్డారు. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టిన కెసిఆర్ వేల కోట్లు దోచుకున్నారని అన్నారు. నీళ్లు రాయలసీమ తరలించుకుపోతే.. నిధులు కెసిఆర్ దోచుకున్నారని రేవంత్ తెలిపారు.

## మ్యానిఫెస్టోను అమలు చేసి మాట నిలబెట్టుకోండి

**హైదరాబాద్ :** ఉన్నతమైన డీఎస్పీ పోలీసు ఉద్యోగాన్ని స్వచ్ఛందంగా వదులుకొని ప్రజా సేవకు అంకితం అవ్వాలని ఉద్దేశంతో కరీంనగర్, మెదక్,నిజామాబాద్,అదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన తనను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది అని మదనం గంగాధర్ ఆరోపించారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన మేనిఫెస్టోను అమలు చేస్తానన్న షరత్తును ఒప్పుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు తనను పట్టించుకోవడం లేదు అని వాపోయారు. ఈ మేరకు కార్యక్రమంలో పోకల కిరణ్ కుమార్ మాదిగ, దయానంద్ పాల్గొని మాట్లాడారు.తన చిన్నతనం నుండి మధనం గంగాధర్ అత్యంత పేదరికంలో మగ్గి కష్టపడి పోలీస్ శాఖలో డీఎస్పీ స్థాయికి ఎదిగారు అని అన్నారు. పోలీస్ శాఖలో ఒక మచ్చ లేకుండా తన విధులను నిర్వర్తించి పోలీస్ శాఖ కి వన్నెతెచ్చిన వారు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాలయితే ప్రజలకు దగ్గరుంటానని ఒక ఆలోచనతో ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధపడ్డారన్నారు. అలాంటి గొప్ప మనిషి అయిన మదనం గంగాధర్ ను కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోను అమలు చేస్తానని హామీ ఇచ్చి తీరా వారు ఎన్నికల నుండి తన నామినేషన్ను ఉపసంహరించుకున్నాక పట్టించుకోకపోవడం దారుణమైన విషయమనే అన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ మదనం గంగాధర్ రూపొందించిన మేనిఫెస్టో అమలుపై స్పష్టమైన హామీ ఇచ్చి ప్రకటన చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తదుపరి తమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి విషమం..?

హైదరాబాద్: బీఆర్ఎస్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా తెలుస్తోంది.. మాగంటి గోపీనాథ్ గత కొద్ది రోజులుగా కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధ పడుతున్న సంగతి తెలిసిందే.దీంతో గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స తీసుకుంటున్నారు. అయితే, గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి మరింత విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. గత నాలుగు రోజుల నుంచి ఆయన పరిస్థితి చాలా క్రిటికల్‌గా ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కానీ ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అనధికారికంగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. నిన్న మధ్యాహ్నం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు.కేసీఆర్ ఏఐజీ ఆస్పత్రికి వెళ్లడానికి కారణం వైద్య పరీక్షలు కాదని గోపీనాథ్ ను పరామర్శించడానికని తెలుస్తోంది. కిడ్నీ సమస్యే కారణమా..? కొన్నాళ్ల క్రితం అనారోగ్యం కారణంగా ఆస్పత్రికి వెళ్లగా.. కిడ్నీ ఫెయిల్యూర్ అని పరీక్షల్లో తేలింది. అప్పటి నుంచి ట్రీట్ మెంట్ తీసుకుంటూనే ఉన్నారు..

# స్టార్ ఫ్రూట్స్ తింటే ఇన్ని లాభాలా..?



నక్షత్ర ఆకారంలో ఉండి, పసుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా కనిపించే స్టార్ ఫ్రూట్..ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఎగిరిగంతేస్తారు..స్టార్‌ఫ్రూట్ ఆరోగ్యపరంగా మనకు ఎన్నో లాభాలను అందిస్తుంది. స్టార్ ఫ్రూట్ రుచిలో తియ్యగా ఉండి క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తీసుకుంటే, ఎక్కువ సేపు ఆకలి వేయదు. ఫలితంగా అధిక బరువును తగ్గిస్తుంది.. కాబట్టి బరువు తగ్గాలని కోరుకునే వారికి ఈ పండ్లు ఉత్తమమైన ఎంపిక అని చెబుతున్నారు. స్టార్ ఫ్రూట్‌లోని విటమిన్ బి6 శరీరమెటబాలిజంనుపెంచుతుంది. అందువల్ల క్యాలరీలు వేగంగా ఖర్చై కొవ్వు కరిగిపోతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దాంతో సీజనల్ వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలోని విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, చర్మం పగలకుండా ఉంటుంది. 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో సుమారు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్,అసిడిటీ నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. స్టార్‌ఫ్రూట్ పండ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. రక్త నాళాల్లోని అడ్డంకులను ,హైబీపీ ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూడటానికి సహాయం చేస్తుంది. నాడీ మండల వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది, నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తితో పాటుగా పాటు కళ్ళను కూడా సంరక్షిస్తుంది. కంటి చూపు మెరుగు పడటానికి సహాయం చేస్తుంది. ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా కళ్లలో శుక్లాలు రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందులోని విటమిన్ బి6 మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. దీనివల్ల మెదడు ఉత్తేజకరంగా మారి యాక్టివ్‌గా పనిచేస్తుంది. మిమ్మల్నీ ఉత్సాహంగా ఉంచుతుంది.

# వెల్లుల్లి తేనే తింటే ఆరోగ్యమా?



చాలా మందికి వెల్లుల్లి ఆరోగ్య ప్రయోజనాలు, తేనె ఆరోగ్య ప్రయోజనాలు తెలుసు. కానీ తేనె, వెల్లుల్లి కలిపి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. తేనె, వెల్లుల్లి ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే మీరు కూడా దీన్ని తప్పకుండా తింటారు. వెల్లుల్లి, తేనె రెండూ సూపర్ ఫుడ్స్. ఈ రెండు పదార్థాలలో పోషకాలు నిండి ఉన్నాయి. ఇవి అనేక రకాల సమస్యల నుండి మిమ్మల్ని కాపాడుతాయి. వెల్లుల్లిలో విటమిన్లు ఎ, బి, సి, ఇ, కె, నియాసిన్, ఫోలేట్, సెలీనియం, పొటాషియం, కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు ఉన్నాయి. తేనెలో విటమిన్ ఎ, బి, సి, నియాసిన్, కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా కనిపిస్తాయి. ఈ రెండింటినీ తీసుకోవడం ద్వారా మీరు అనేక తీవ్రమైన సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. అదేవిధంగా వెల్లుల్లి, తేనెను కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా రాత్రి నిద్రపోయే ముందు దీన్ని తింటే శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నిద్రపోయే ముందు కొద్దిసేపు పచ్చి వెల్లుల్లి రెబ్బ తీసుకోవాలి. ఈ వెల్లుల్లిని నలిపి మెత్తగా చేయాలి. ఇప్పుడు వెల్లుల్లిలో కొన్ని చుక్కల తేనె కలిపి నీటిలో వేసి తినండి. ఈ మిశ్రమం శరీరాన్ని బాగా బలపరుస్తుంది. రాత్రి నిద్రపోయే ముందు వెల్లుల్లి, తేనె తీసుకోవడం పేగు ఆరోగ్యానికి మంచిది. ఈ మిశ్రమం జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది కడుపు సంబంధిత అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. వెల్లుల్లి, తేనె కలిపిన ఈ మిశ్రమం కడుపు నొప్పి, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం, అసిడిటీ వంటి సమస్యలను నివారిస్తుంది. ఈ మిశ్రమంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరంలోని టాక్సిన్‌లను బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఇది చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. ఈ మిశ్రమం అనేక చర్మ సంబంధిత సమస్యలను నివారిస్తుంది. వెల్లుల్లి, తేనె మిశ్రమాన్ని తినడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. వెల్లుల్లి, తేనెను కలిపి తినడం వల్ల శరీర వాపు సమస్యను నివారించవచ్చు. ఈ మిశ్రమంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కనిపిస్తాయి. ఇది కీళ్ల నొప్పులు, వాపు సమస్యను తగ్గిస్తుంది. వెల్లుల్లి, తేనె మిశ్రమం బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. వండిన వెల్లుల్లి కంటే పచ్చి వెల్లుల్లిలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఇది జీవక్రియను పెంచడానికి చాలా బాగా సహాయపడుతుంది. దీని ద్వారా శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు కూడా తగ్గడం ప్రారంభమవుతుంది.

# లవంగం పాలు తాగితే ఈ సమస్యలన్నీ పరార్..!



లవంగం పాలు.. తరచూ తాగుతూ ఉంటే.. ఆరోగ్యానికి అనేక ఉపయోగాలు వున్నాయి. పాలలో లవంగాల పొడిని కలిపి తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణుల. లవంగాల పాలు తాగితే జీర్ణవ్యవస్థను బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. ముఖ్యంగా లవంగం పాలు పురుషుల్లో సంతానోత్పత్తికి స్టామినా బూస్టర్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. లవంగాలలో ప్రోటీన్, ఐరన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి బీపిని అదుపులో ఉంచుతాయి. బద్దకం, అలసట, నీరసం అన్ని క్షణాల్లో మాయమవుతాయి. మలబద్దకం, అజీర్ణం, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి వంటి సమస్యలకు లవంగం పాలు అమృత సమాన ఔషదంగా చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు. లవంగాలలో ప్రోటీన్, ఐరన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి బీపిని అదుపులో ఉంచుతాయి. బద్ధకం, అలసట, నీరసం అన్ని క్షణాల్లో మాయమవుతాయి. మలబద్ధకం, అజీర్ణం, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి వంటి సమస్యలకు లవంగం పాలు అమృత సమాన ఔషదంగా చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు. బరువు తగ్గడానికి సహాయపడుతాయి. పెద్దపేగును శుద్ధిచేసి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో లవంగం పాలు అద్భుతంగా సహాయపడతాయి. లవంగం పాలు తాగితే దంతాలు, ఎముకలు బలపడతాయి. పంటి నొప్పి, నోటి దుర్వాసన, వాపు నుండి ఉపశమనం కలిగిస్తాయి. పంటి నొప్పి, చిగుళ్ళు వాపు, నోటి దుర్వాసన మొదలైన సమస్యల నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. లవంగం పాలు తాగడం వల్ల శరీరంలోని రక్తపోటు స్థాయి అదుపులో ఉంటుంది. రక్తపోటును నియంత్రించే లక్షణాలు లవంగాల్లో ఉన్నాయి. అందుకే బీపీ రోగులు లవంగాల పాలు తాగాలని నిపుణులు చెబుతున్నారు. లవంగాల పాలు తాగితే జీర్ణవ్యవస్థను బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. లవంగాల్ని పాలులో కలిపి తాగితే జీవ క్రియ వేగవంతం అవుతుంది. లవంగం పాలు తాగడం వల్ల శరీరానికి బలం చేకూరుతుంది. అలసట, బద్ధకం తొలగిపోతాయి. ఇందులో ఉండే క్యాల్షియం, పొటాషియం శరీరంలో కొత్త శక్తిని నింపుతాయి. లవంగం పాలు తాగడం వల్ల ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. జలుబు, దగ్గుతో బాధపడేవారికి ఇది సూపర్ డ్రింక్ అంటున్నారు నిపుణులు. లవంగం పాలు పురుషుల్లో సంతానోత్పత్తికి స్టామినా బూస్టర్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. లవంగం పాలకున్న యాంటీమైక్రోబయల్ లక్షణాల కారణంగా పురుషుల్లో సంతానోత్పత్తిని మెరుగుపరుస్తాయని అంటున్నారు.. లవంగాలలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇవి పురుషుల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం.

## రెండు నెలల్లో 3 కేజీలు తగ్గాలంటే..!



చియా గింజలు పోషకాలు అధికంగా కలిగి ఉండే అద్భుతమైన ఆహారంగా గుర్తించబడుతున్నాయి. వీటిలో ప్రోటీన్, ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో శరీరానికి చాలా ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా బరువు తగ్గడానికి సహాయపడతాయి. చియా గింజలు ఆకలిని అదుపులో ఉంచే గుణాలు కలిగి ఉంటాయి. చియా గింజలను నీటిలో నానబెట్టి, స్మూతీల్లో కలిపి లేదా ఇతర వంటకాలలో చేర్చి తీసుకోవచ్చు. అయితే కేవలం చియా గింజలు తీసుకోవడం వల్లనే బరువు తగ్గడం సాధ్యమవదు. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామంతో పాటు వాటిని సమతుల్యంగా ఉపయోగించడం అవసరం. తక్కువ క్యాలరీలు, ఎక్కువ పోషకాలు.. చియా గింజల్లో క్యాలరీలు తక్కువ, పోషకాలు ఎక్కువ. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది.. చియా గింజల్లోని ఫైబర్ కడుపు నిండిన భావన కలిగిస్తుంది. దీనివల్ల ఆకలి తగ్గుతుంది. ప్రోటీన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్.. ఇవి జీవక్రియను పెంచి కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు.. చియా గింజల్లోని యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొవ్వును తగ్గిస్తాయి. ఎలా తీసుకోవాలి..? నానబెట్టి తాగడం.. చియా గింజలను నీటిలో నానబెట్టి తాగితే ఎక్కువసేపు ఆకలి వేయదు. రాత్రంతా నానబెట్టి ఉదయం పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. స్మూతీస్.. చియా గింజలను పాలు, పండ్లతో కలిపి స్మూతీస్ చేసుకోవచ్చు. ఇది రుచికరమైనది, పోషకమైనది. పెరుగులో కలుపుకోవడం.. చియా గింజలను పెరుగులో కలిపి తినవచ్చు. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. సలాడ్స్, ఇతర వంటకాలు.. చియా గింజలను సలాడ్స్, సూప్స్, ఇతర వంటకాలలో కూడా కలుపుకోవచ్చు. అధిక బరువు చియా గింజలు బరువు తగ్గడానికి సహాయపడతాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కానీ ఇది ప్రతి ఒక్కరి శరీరంపై ఆధారపడి ఉంటుంది. కేవలం చియా గింజలు తీసుకోవడం వల్లనే బరువు తగ్గలేము. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం కూడా ముఖ్యమైనవి. చియా గింజలు మాత్రమే తింటే బరువు తగ్గుతారు.. ఇది కూడా నిజం కాదు. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం కూడా చేయాలి. చియా గింజలు అందరికీ మంచివి.

## నానబెట్టిన వాల్‌నట్స్ రోజుకు తింటే..



వాల్‌నట్ పేరు వినగానే మెదడుకు పదును పెట్టాలనే ఆలోచన వస్తుంది. వాల్‌నట్‌ను డ్రై ఫ్రూట్స్‌లో రాజు అని కూడా పిలుస్తారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. క్రమం తప్పకుండా వాల్‌నట్స్ తీసుకోవడం ద్వారా, మీరు అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, మొక్కల స్టెరాల్స్, ఎల్- అర్జినిన్ వంటి పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ మూలకాలు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, రక్తపోటును తగ్గించడంలో, రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. వాల్‌నట్స్‌లో ఉండే విటమిన్ ఇ, భాస్వరం, యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాలకు రక్షణ కల్పిస్తాయి. జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. అదనంగా, వాల్‌నట్స్‌లో లభించే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధి, పనితీరులో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అభ్యాస సామర్థ్యం. ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. వాల్‌నట్స్‌లో ఉండే ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది డయాబెటిస్ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా, వాల్‌నట్‌లు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. శరీరం ఇన్సులిన్‌ను బాగా ఉపయోగించుకునేలా చేస్తాయి. వాల్‌నట్స్‌లో కేలరీలు పుష్కలంగా ఉన్నప్పటికీ, వాటిలో ఉండే ఫైబర్, ప్రోటీన్ మిమ్మల్ని త్వరగా, ఎక్కువ కాలం సంతృప్తికరంగా ఉంచుతాయి. దీని కారణంగా మీరు తక్కువ తింటారు. బరువును నియంత్రించడంలో సహాయపడతారు. అదనంగా, వాల్‌నట్స్ శరీరంలో జీవక్రియ కార్యకలాపాలను పెంచుతాయి. ఇది కేలరీలను వేగంగా బర్న్ చేయడానికి సహాయపడుతుంది. వాల్‌నట్స్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. అలాగే, వాల్‌నట్స్‌లో ఉండే రాగి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఎముకలు, కీళ్లకు అవసరం. వాల్‌నట్స్‌లో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి.

బిజినెస్

## వడ్డీ రేట్లను తగ్గించిన పిఎన్‌బి




ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించింది. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆర్‌బిఐ ఇటీవల రెపో రేటును పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పిఎన్‌బి రిటైల్ రుణాలపై 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లకు కోత పెట్టింది. సవరించిన వడ్డీ రేట్లు ఫిబ్రవరి 10 నుంచే అమల్లోకి వచ్చాయని పిఎన్‌బి గురువారం వెల్లడించింది. గృహ రుణాలతో పాటు, కారు, ఎడ్యుకేషన్, పర్సనల్ లోన్లపై ఈ తగ్గింపు వర్తించనుందని తెలిపింది. తాజా సవరణతో పిఎన్‌బిలో గృహ రుణాల ప్రారంభ రేటు 8.15 శాతంగా ఉండనుంది. దీంతో రూ.లక్ష రుణానికి ఇఎంఐ రూ.744గా ఉంటుందని బ్యాంకు తెలిపింది. ఆటోమొబైల్ రుణాలపై 8.50 శాతం, విద్యా రుణాలపై 7.85 శాతం, వ్యక్తిగత రుణాలపై 11.25శాతం నుంచి వడ్డీ రేట్లు ప్రారంభం అవుతున్నాయని పేర్కొంది. ఇటీవలే దిగ్గజ విత్త సంస్థ ఎస్‌బిఐ కూడా రుణాలపై పావు శాతం వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే.

## ఇక గూగుల్ పే బాదుడు




ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక గూగుల్ పే తన వినియోగదారులకు షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డులతో గూగుల్ పే నుంచి చేసే చెల్లింపులపై కన్వీనియన్స్ ఫీజు వసూలు చేయడం ప్రారంభించింది. విలువను బట్టి 0.5 నుంచి 1 శాతం వరకు ఛార్జ్ వసూలు చేయనుంది. దీంతో ముఖ్యంగా కరెంట్ బిల్లులు, గ్యాస్ బుకింగ్ చెల్లింపుల వినియోగదారులపై భారం పడనుంది. ఇతర ఫిన్‌టెక్ సంస్థలు పేటియం, ఫోన్‌పే సంస్థలు ఇప్పటికే ఈ తరహా ఫీజును వసూలు చేస్తోన్నాయి. ఇప్పటి వరకు ఉచితంగా అందించిన గూగుల్ పే కూడా ఇకపై బాదుడును షురు చేసింది. గూగుల్‌పేలో ఇటీవల క్రెడిట్ కార్డ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించిన ఓ వినియోగదారుడిపై రుసం వసూలు చేసినట్లు జాతీయ మీడియాలో ఓ కథనం వచ్చింది. తాను చెల్లించిన కరెంట్ బిల్‌పై రూ.15 కన్వీనియన్స్ ఫీజు రూపంలో గూగుల్ పే వసూలు చేసినట్లు ఆ వ్యక్తి తెలిపారు. కాగా ఈ ఛార్జీలు అందరికీ వర్తిస్తాయా లేదా అనేది గూగుల్ పే స్పష్టం చేయాల్సి ఉంది. యుపిఐ లావాదేవీలకు మాత్రం ఈ ఛార్జీలు వర్తించవని తెలుస్తోంది. గతేడాది నుంచే మొబైల్ రీఛార్జీలపై రూ.3 వసూలు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 12 వేల కోట్ల యుపిఐ చెల్లింపులు నమోదయ్యాయి.

# జలరవాణాలో నూతన టెక్నాలజీ



చెన్నై నుంచి కోల్‌కతాకు కేవలం మూడు గంటల్లో జిప్ ద్వారా ప్రయాణించవచ్చని ఐఐటీ-మద్రాస్ ఇంక్యుబేషన్ సెల్ మద్దతు ఉన్న ఓ స్టార్టప్ ప్రతినిధులు చెబుతున్నారు. ఏరో ఇండియా 2025 సందర్భంగా వాటర్‌ఫ్లై టెక్నాలజీస్ స్టార్టప్ ప్రతినిధులు ఈ కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి కంపెనీ వింగ్-ఇన్-గ్రౌండ్ క్రాఫ్ట్‌లైన ఎలక్ట్రిక్ సీగ్లైడర్ల ద్వారా అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని చెబుతున్నారు. నీటి నుంచి టేకాఫ్ చేసి నాలుగు మీటర్ల ఎత్తులో ఎగరడానికి వీలు కల్పించే డిజైన్‌ను ద్వారా ఇది సాధ్యమనేనని పేర్కొంటున్నారు. కోల్‌కతా నుంచి చెన్నైకి డబ్ల్యూఐజీ క్రాఫ్ట్‌లో ప్రయాణించడానికి 1,600 కి.మీ ప్రయాణానికి సీటుకు కేవలం రూ. 600 మాత్రమే ఖర్చవుతుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా టిక్కెట్ ధర తక్కువ ఉండడంతో ఎక్కువ మంది ఇది ఎలా సాధ్యం అంటూ చర్చించుకోవడం విశేషం. డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ ద్వారా విమానం కంటే 10 రెట్లు మెరుగైన ఇంధన సామర్థ్యంతో ప్రయాణాలు చేయవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఎయిర్‌బస్ ఏ320 లేదా బోయింగ్ 737లో చెన్నై నుంచి కోల్‌కతాకు వెళ్లే విమానం దాదాపు 2.5 నుండి 3 టన్నుల ఏవియేషన్ టర్బైన్ ఇంధనం అవసరం అవుతుంది. అయితే ఏవియేషన్ టర్బైన్ ఇంధనం ధర కొన్ని నగరాల్లో కిలోలీటర్‌కు రూ.95000 నుంచి మరికొన్ని నగరాల్లో రూ.98000 వరకు ఉంటుంది. ముఖ్యంగా డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ ఫ్లాట్ డిజైన్ కారణంగా అత్యంత వేగంగా వెళ్లవచ్చు. అలాగే విమానాలు టేకాఫ్ అయిన తర్వాత అధిక ఎత్తుకు ఎగిరిన తర్వాత ప్రయాణిస్తుంది. అయితే డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ టెక్నాలజీ ఎక్కువ ఎత్తు ఎగరాల్సిన అవసరం లేదు. నీటి ఉపరితలం నుంచే ప్రయాణించే సౌకర్యం ఉండడంతో తక్కువ ఇంధన అవసరం అవుతంది. డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ ప్రణాళిక ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. ఏరో ఇండియాలో డిజైన్ మాత్రమే ప్రదర్శించారు. వాటర్‌ఫ్లై టెక్నాలజీస్ స్టార్టప్ కంపెనీ ఏప్రిల్ 2025 నాటికి 100 కిలోల ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేయాలని, ఆ తర్వాత సంవత్సరం చివరిలో ఒక టన్ను ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. వచ్చే ఏడాది నాటికి 20 సీట్ల సామర్థ్యంతో పూర్తి స్థాయి వెర్షన్‌ను ఆశించవచ్చని వాటర్‌ఫ్లై తెలిపింది. ఈ కంపెనీ ప్రస్తుతం ఐఐటీ మద్రాస్ నుంచి గ్రాంట్లను పొందింది.

## ఇన్నోవా ఎలక్ట్రిక్ కారు వచ్చేస్తోంది..

# జకార్తాలో నయా మోడల్ ప్రదర్శన



ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. అన్నికంపెనీలు ఆ విభాగంలో కార్లను తయారు చేసి, మార్కెట్ లో దూసుకుపోతున్నాయి. కానీ టయోటా ఈ విషయంలో వెనుకబడింది. ఈ నేపథ్యంలో ఆ లోటును భర్తీ చేసుకునేందుకు ఇన్నోవా ఎలక్ట్రిక్ కారుతో ముందుకు వచ్చింది. దీని తర్వాత మరిన్ని కార్లు విడుదల చేస్తుందని సమాచారం. ఇన్నోవా ఎంపీవీ పూర్తి ఎలక్ట్రిక్ వెర్షన్ అయిన టయోటా కిజాంగ్ ఇన్నోవా బీఈవీ కాన్సెప్ట్ ను జకార్తాలో ప్రదర్శించారు. ఇన్నోవా ఎలక్ట్రిక్ కారులో 59.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీని ఏర్పాటు చేశారు. దీని నుంచి 700 ఎన్ఎం గరిష్ట టార్క్ విడుదల చేసే 180 హెచ్ పీ ఎలక్ట్రిక్ మోటారు అమర్చారు. ఏసీ టైప్ 2, డీసీ సీసీఎస్ 2 చార్జింగ్ కు బ్యాటరీ మద్దతు ఇస్తుంది. అయితే కారు ఎన్ని కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందో, ఎన్ని గంటలకు బ్యాటరీ ఫుల్ చార్జింగ్ అవుతుందో స్పష్టంగా తెలియలేదు. పాత ఇన్నోవా కారు మాదిరిగానే కొత్త ఎలక్ట్రిక్ కారు కనిపిస్తుంది. రెండింటికి పెద్దగా తేడా లేదు. కానీ ముందు గ్రిల్ స్థానంలో ఒకే ప్యానెల్ పై ఎల్ఈడీ స్ట్రిప్ ను ఏర్పాటు చేశారు. అప్ డేట్ చేసిన ఎల్ఈడీ డీఆర్ఎల్ లు, హెడ్ లైట్ యూనిట్లతో క్లోజ్డ్ గ్రిల్ అమర్చారు. ఎలక్ట్రిక్ కారు అని గుర్తించడానికి వీలుగా రెండు చివర్లలో బీఈవీ బ్యాడ్జింగ్ చేశారు. దీనిలోని 16 అల్లాయ్ వీల్స్ తో బయట నుంచి కారు చాలా అద్భుతంగా కనిపిస్తోంది. డోర్ హ్యాండిల్స్ పై క్రోమ్ గార్నిష్, కారు బ్యాక్ సైడ్ ఎల్ఈడీ టెయిల్ లైట్లు, ఎల్ఈడీ లైట్ స్ట్రిప్ ఆకట్టుకుంటున్నాయి. ఇంటిరీయల్ ను కూడా అత్యంత ఆకర్షణీయంగా రూపొందించారు. యాంబియంట్ లైటింగ్, బటన్లతో కూడిన లెదర్ స్టీరింగ్ వీల్, వైర్ లెస్ ఫోన్ చార్జర్, టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, డ్యూయల్ టోన్ ఇంటీరియర్, మధ్యలో కెప్టెన్ సీట్లు ఏర్పాటు చేశారు. మంచి ఆధునాతన ఫీచర్లతో పాటు లగేజీ పెట్టుకోవడానికి విశాలమైన స్థలం ఉండేలా ఏర్పాటు చేశారు. ఇన్నోవా ఎలక్ట్రిక్ కారును తొలుత ఇండోనేషయాలో విడుదల చేసే అవకాశం ఉంది. మన దేశంలో ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపై స్పష్టత లేదు. కానీ మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో ఇక్కడకు త్వరగా వచ్చేస్తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఆసియా మార్కెట్ లో ఇన్నోవా కారుకు విపరీతమైన డిమాండ్ ఉంది. మన దేశంలో ఐసీఈ వెర్షన్ లో ఇన్నోవా హైక్రాస్, ఇన్నోవా క్రిస్టా అనే వేరియంట్లలో విక్రయాలు జరుగుతున్నాయి.

స్పోర్ట్స్

## ముంబైపై ప్రతీకారం తీర్చుకున్న విదర్భ..

# వరుసగా రెండో సీజన్‌లో ఫైనల్లోకి ఎంట్రీ



రంజీ ట్రోఫీ 2024-25 చివరి అంకానికి చేరింది. ఈ సీజన్‌లో తొలి ఫైనల్ బెర్త్ అధికారికంగా ఖరారైంది. రెండో సెమీఫైనల్లో ముంబైని ఓడించి విదర్భ వరుసగా రెండో సీజన్‌లో ఫైనల్‌కు చేరింది. గత సీజన్ ఫైనల్లో ముంబై చేతిలో ఎదురైన పరాభవానికి విదర్భ ఈ సీజన్ సెమీస్‌లో ప్రతీకారం తీర్చుకుంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ మైదానంలో జరిగిన సెమీ ఫైనల్లో ముంబైపై విదర్భ 80 పరుగుల తేడాతో గెలుపొందింది. విదర్భ నిర్దేశించిన 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై 325 పరుగులకు ఆలౌటైంది. హర్ష్ దూబే 5, యశ్ ఠాకూర్, పార్థ్ రేఖడే తలో రెండు వికెట్లు తీసి ముంబైని దెబ్బకొట్టారు. ముంబై ఇన్నింగ్స్‌లో ఎవ్వరూ భారీ స్కోర్లు చేయలేదు. ముంబై ఓటమి ఖరారైన తర్వాత శార్దూల్ ఠాకూర్ (66) అర్ధ సెంచరీ సాధించాడు. షమ్స్ ములానీ (46) సాయంతో శార్దూల్ ముంబైని గట్టెక్కించే ప్రయత్నం చేశాడు. స్టార్ బ్యాటర్లు అజింక్య రహానే (12), శివమ్ దూబే (12), సూర్యకుమార్ యాదవ్ (23) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో ఆకాశ్ ఆనంద్ 39 పరుగులకు ఔటయ్యాడు. యువ ఆటగాళ్లు ఆయుశ్ మాత్రే (18), సిద్దేశ? లాడ్ (2) నిరాశపరిచారు. ఆఖర్లో తనుశ్ కోటియన్ (26), మోహిత్ అవస్థి (26), రాయ్‌స్టన్ డయాస్ (23) కంటితడుపు చర్చగా బ్యాట్‌ను ఝులిపించారు. ఈ మ్యాచ్‌లో విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 383 పరుగులకు ఆలౌటైంది. ధృవ్ షోరే (74), దినిశ్ మాలేవార్ (79), యశ్ రాథోడ్ (54) అర్ధ సెంచరీలతో రాణించగా.. కరుణ్ నాయర్ (45), కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (34) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అథర్వ తైడే 4, పార్థ్ రేఖడే 23, హర్ష్ దూబే 18, భూటే 11, యశ్ ఠాకూర్ 3 పరుగులు చేసి ఔట్ కాగా.. దర్శన్ నల్కండే 12 పరుగులతో అజేయంగా నిలిచాడు. ముంబై బౌలర్లలో శివమ్ దూబే ఐదు వికెట్లతో రాణించగా.. షమ్స్‌ములానీ, రాయ్‌స్టన్ డయాస్ తలో రెండు, శార్దూల్ ఠాకూర్ ఓ వికెట్ తీశారు. అనంతరం బరిలోకి దిగిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 270 పరుగులకే ఆలౌటైంది. స్టార్ బ్యాటర్లు, టీమిండియా ప్లేయర్లు అజింక్య రహానే (18), సూర్యకుమార్ యాదవ్ (0), శివమ్ దూబే (0) దారుణంగా విఫలమయ్యారు. ఆకాశ్ ఆనంద్ (106) అద్భుతమైన పోరాటపటిమ కనబర్చి సూపర్ సెంచరీతో ముంబై పరువు కాపాడాడు. ఆకాశ్ ఆనంద్‌కు సిద్దేశ్ లాడ్ (35), శార్దూల్ ఠాకూర్ (37), తనుశ్ కోటియన్ (33) కాసేపు సహకరించారు. విదర్భ బౌలర్లలో పార్థ్ రేఖడే 4, యశ్ ఠాకూర్, హర్ష్ దూబే తలో 2, దర్శన్ నల్కండే, భూటే చెరో వికెట్ పడగొట్టారు. 113 పరుగుల తొలి ఇన్నింగ్స్ లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విదర్భ.. 292 పరుగులకు ఆలౌటై ముంబై ముందు కొండంత లక్ష్యాన్ని ఉంచింది. యశ్ రాథోడ్ 151 పరుగులు చేసి విదర్భ ఇన్నింగ్స్‌కు జీవం? పోశాడు. యశ్‌కు కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (52) సహకరించాడు. వీరిద్దరి నుంచి ఈ స్థాయి ఇన్నింగ్స్‌లు రాకపోయుంటే విదర్భ ముంబై ముందు ఇంత భారీ లక్ష్యాన్ని ఉంచలేకపోయేది. విదర్భను రెండో ఇన్నింగ్స్‌లో షమ్స్ ములానీ దెబ్బకొట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లో ములానీ ఆరు వికెట్లు తీశాడు. తనుశ్ కోటియన్ 3, శార్దూల్ ఠాకూర్ ఓ వికెట్ పడగొట్టారు. గుజరాత్‌తో జరుగుతున్న తొలి సెమీఫైనల్ డ్రా దిశగా సాగుతున్నప్పటికీ.. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన లీడ్ (2 పరుగులు) ఆధారంగా కేరళ ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంది. రంజీల్లో కేరళ ఫైనల్‌కు చేరనుండటం ఇదే మొదటిసారి. ఈ సీజన్ ఫైనల్లో విదర్భ, కేరళ తలపడనున్నాయి.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్‌న్యూస్..



ఐపీఎల్-2025 సీజన్‌కు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు శుభవార్త అందింది. కాలి మడమ గాయంతో బాధపడుతున్న ఆస్ట్రేలియా కెప్టెన్, ఎస్ఆర్‌హెచ్ సారథి ప్యాట్ కమ్మిన్స్ ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ఆరంభసమయానికి పూర్తి ఫిట్‌నెస్ సాధించనున్నట్లు తెలుస్తోంది. ఈ గాయం కారణంగానే కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి సైతం కమ్మిన్స్ దూరమయ్యాడు. అయితే త్వరలోనే తన ప్రాక్టీస్‌ను మొదలు పెట్టనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కమ్మిన్స్ స్పష్టం చేశాడు. "చీలమండ గాయం నుంచి కోలుకుంటున్నాను. ఇదేమి మరీ అంత పెద్ద గాయమేమి కాదు. నా గాయం గురించి బయట వినిపిస్తున్న వార్తలు ఏవీ నిజం కాదు. పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఆరు వారాల సమయం అవసరం లేదు. ఈ గాయం నుంచి కోలుకోవడానికి కాస్త విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉన్నాను. త్వరలోనే బౌలింగ్ ప్రాక్టీస్‌ను మొదలు పెడతాను. ఐపీఎల్ సమయానికి సిద్దంగా ఉంటాను. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్, తర్వాత జరిగే టెస్ట్ మ్యాచ్ లకు ఐపీఎల్ చాలా మంచి సన్నాహకంగా ఉంటుంది అని కమ్మిన్స్ పేర్కొన్నాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికాతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో తలపడనుంది. ఈ డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు లార్డ్స్ వేదికగా జూన్ 11 నుంచి ప్రారంభం కానుంది.

**తొలి సీజన్‌లోనే అదుర్స్..**

ఐపీఎల్-2024 మినీ వేలంలో కమ్మిన్స్‌ను రూ. 20.5 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ కొనుగోలు చేసింది. తన ధరకు తగ్గ న్యాయం కమ్మిన్స్ చేశాడు. గతేడాది సీజన్‌లో అతడి సారథ్యంలోని ఎస్ఆర్‌హెచ్ రన్నరప్‌గా నిలిచింది. కమ్మిన్స్ బ్యాటింగ్, బౌలింగ్ పరంగా రాణించాడు. దీంతో ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు, ఫ్రాంచైజీ కమ్మిన్స్‌ను రూ.18 కోట్లకు ఎస్ఆర్‌హెచ్ రిటైన్ చేసుకుంది. ఇక ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. సన్‌రైజర్స్? తమ తొలి మ్యాచ్‌లో మార్చి 23న హైదరబాద్ వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఐపీఎల్-2025కు ఎస్ఆర్‌హెచ్ జట్టు: పాట్ కమిన్స్(కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఇషాన్ కిషన్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా, అథర్వ తైదే, అభినవ్ మనోహర్, సిమర్జీత్ సింగ్, జీషన్ అన్సారీ, జయదేవ్ ఉనద్కత్, బ్రైడన్ కార్సే, కమిందు మెండిస్, అనికేత్ వర్మ, ఎషాన్ మలింగ, సచిన్ బేబీ

## భారత్‌తో మ్యాచ్.. మాకు స్పెషలేమి కాదు




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో అసలు సిసలైన పోరుకు సమయం ఆసన్నమైంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా చిరకాల ప్రత్యర్థులు భారత్-పాకిస్తాన్ అమీతెల్చుకోనున్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి ఐసీసీ ఈవెంట్‌లలో పాక్‌పై తమ అధిపత్యాన్ని కొనసాగించాలని భారత్ భావిస్తోంది. మరోవైపు పాకిస్తాన్ మాత్రం 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఫలితాన్ని పునరావృతం చేయాలని పట్టుదలతో ఉంది. ట్రోఫీ-2017 ఫైనల్లో మాత్రం పాక్ చేతిలో టీమిండియా ఓటమి చవిచూసింది. ఓవరాల్‌గా ఐసీసీ టోర్నీల్లో పాక్‌పై భారత్‌కు మంచి ట్రాక్ రికార్డు ఉంది. ఐసీసీ ఈవెంట్లలో ఇరు జట్లు ముఖాముఖి 21 మ్యాచ్‌ల్లో తలపడగా.. 16 మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించగా, పాక్ కేవలం ఐదింట మాత్రమే గెలుపొందింది. ఇక ఈ బ్లాక్ బ్లస్టర్ మ్యాచ్ నేపథ్యంలో పాకిస్తాన్ స్టార్ పేసర్ హరీస్ రౌఫ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత్‌తో జరిగే మ్యాచ్ ?గురించి ఎక్కువగా ఆలోచించడం లేదని రౌఫ్ తెలిపాడు. "భారత్‌తో మ్యాచ్ సందర్భంగా మాపై ఎలాంటి ఒత్తడి లేదు. ఆటగాళ్లందరూ రిలాక్స్‌గా ఉన్నారు. ఇది సాధారణ మ్యాచ్ మాత్రమే. పాకిస్తాన్-భారత్ మ్యాచ్ అన్ని క్రికెట్ మ్యాచ్‌లనే జరుగుతుంది" అని జియో న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రౌఫ్ పేర్కొన్నాడు. ఇక ఈ మెగా టోర్నీని భారత్ అద్భుతమైన విజయంతో ఆరంభించింది. గురువారం దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో టీమిండియా గెలుపొందింది. పాక్ మాత్రం కివీస్‌తో జరిగిన తమ తొలి మ్యాచ్‌లో ఓటమి చవిచూసింది.

# విజువల్ ఫీస్ట్ గా 'హరిహరవీరమల్లు' సాంగ్ ప్రోమో

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్ తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చుర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ రాహుల్ సిప్లిగంజ్ రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.





# నాని బర్త్ డేన ఫ్యాన్స్‌కు ఇచ్చే కానుక ఏంటంటే...

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్'. శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్' సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు మంచి స్పందన లభించింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఈ చిత్ర టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. ఈ చిత్రం ఇంటెన్స్ టీజర్‌ను ఫిబ్రవరి 24న నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రధాన కథాంశం, నాని పోషిస్తున్న ఫెరోషియస్ అర్జున్ సర్కార్ క్యారెక్టర్ తో పాటు మిగతా పాత్రల గురించి కీలక వివరాలను ఆవిష్కరించడానికి టీం సిద్ధంగా ఉంది. టీజర్ పోస్టర్ లో నాని చేతిలో గొడ్డలి పట్టుకొని, తన పాదాల దగ్గర పడిపోయిన మనుషులతో కమాండింగ్ పోజిషన్ లో కనిపిస్తున్నారు. ఈ బోల్డ్ ఇమేజ్ అతని పాత్ర యొక్క ఫెరోషియస్ అండ్ ఇంటెన్స్ నేచర్ ని తెలియజేస్తోంది. నానికి జోడిగా శ్రీనిధి శెట్టి నటిస్తోంది. దీనికి సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ యేడాది మే 1న మూవీ థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.



# చావా తెలుగులో రిలీజ్ లేనట్టేనా?

ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలన్నట్టు ఒక సినిమాని మల్టీ లాంగ్వేజెస్ లో రిలీజ్ చేయాలనుకున్నప్పుడు వీలైనంత త్వరగా ఆ పని చేసేయాలి. చావా టీమ్ ఈ సూత్రం మర్చిపోయింది. కేవలం హిందీ వెర్షన్ ని విడుదల చేసి ఇతర బాషల నుంచి డబ్బింగ్ కోసం వస్తున్న డిమాండ్ చూసి ఏం చేయాలో అర్థం కాక తల పట్టుకుంటోంది. నిజానికి ఇలా జరగడానికి కారణం లేకపోలేదు. శంభాజీ మహారాజ్ మరాఠా వీరుడు. ఉత్తరాది రాష్ట్రాలు తప్ప బయట వాళ్ళు దీన్ని అంతగా రిసీవ్ చేసుకోరేమోననే అనుమానంతో వెనుకడుగు వేశారు. తేడా కొడితే పబ్లిసిటీ ఖర్చులు కూడా రావని వాళ్లకు తెలుసు. దాంతో ఎందుకొచ్చిన రిస్క్ లెమ్మని చావా అనువాదం చేయకుండా వదిలేశారు. నిజంగా తెలుగులో డబ్ చేసి ఉంటే బ్రహ్మాండమైన ఆదరణ దక్కేదా అంటే ఖచ్చితంగా ఔనని చెప్పలేం. ఎందుకంటే గతంలో జోధా అక్బర్, బాజీరావు మస్తానీ లాంటివి హిందీలో తప్ప మిగిలిన భాషల్లో అద్భుతాలు చేయలేదు. తానాజీ ఒరిజినల్ కే పరిమితమయ్యింది. ఇవే కాదు చావా నిర్మాణ సంస్థ మాడాక్ నిర్మించిన గత చిత్రం స్త్రీ 2 సైతం డబ్బింగ్ కి నోచుకోలేదు. వందల కోట్లు వసూలు చేస్తున్న టైంలోనూ నిర్ణయం మార్చుకోలేదు. సో ఇప్పటికిప్పుడు చావాని డబ్బింగ్ చేసి వదిలితే స్పందన దక్కడం అనుమానమే. ఇక్కడింకో రిస్కుంది. ఇటీవలే గేమ్ ఛేంజర్, స్కై ఫోర్స్ లాంటి ప్యాన్ ఇండియా సినిమాలను వేధించిన హెచ్డీ పైరసీ చావాకు మొదటి రోజే అంటుకుంది. ఆన్ లైన్లో దొంగతనంగా చూసిన వాళ్ళు తక్కువేం లేరు.



# సమాజంలో దురాగతాలపై ఎక్కుపెట్టిన అస్త్రం

'కలర్ ఫోటో', 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి హిట్స్ అందుకున్న లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ బీట్ పేరుతో వీడియో గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్న, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కించారు. టెక్నాలజీ పరంగా ఎన్నో మలుపులు తీసుకుని ముందుకెళుతోన్న నేటి సమాజంలో ఇప్పటికీ ఇలాంటి దురాగతాలు జరుగుతున్నాయా? అని ఫస్ట్ బీట్ వీడియో చూస్తే తెలుస్తోంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు , రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



# ప్రభాస్ 'స్పిరిట్' కోసం సర్వం సిద్ధం!

ప్రస్తుతం ది రాజా సాబ్, ఫౌజీ ఒకేసారి సెట్ల మీద పెట్టిన ప్రభాస్ ఎప్పుడప్పుడు స్పిరిట్ మొదలుపెడతాడాని అభిమానులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. బాహుబలి స్టార్, యానిమల్ డైరెక్టర్ కాంబో అంటే ప్యాన్ ఇండియా స్థాయిలో మోత మోగడం ఖాయం. అసలు షూటింగ్ ప్రారంభం కాకముందే దీనికి ఓ స్థాయిలో బిజినెస్ ఎంక్వయిరీలు వస్తున్నాయంటే క్రేజ్ ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. సందీప్ రెడ్డి వంగా ఆల్రెడీ స్క్రిప్ట్ లాక్ చేశాడు. ప్రభాస్ లుక్ కు సంబంధించి స్కెచ్చులు రెడీ అయ్యాయి. డార్లింగ్ ఫ్రీ అవ్వగానే ఫోటో షూట్ చేసి వాటితోనే అనౌన్స్ మెంట్ ఇవ్వాలనే ప్లాన్ ఉందట. తాజాగా వినిపిస్తున్న అప్డేట్ ప్రకారం స్పిరిట్ చిత్రీకరణ మే నుంచి మొదలవ్వొచ్చు. కీలక ఆర్టిస్టుల డేట్లు దొరకని కారణంగా షెడ్యూలింగ్ చేయడం సందీప్ వంగాకు కష్టంగా మారిందట. ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారం అయినట్టు చెబుతున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com